RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

**గోసంరక్షకుడు సోనూ సింగ్‌పై కాల్పులు బాధాకరం**



2లో

**ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు**

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :24 | శుక్రవారం 24 అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in




# హైకోర్టు తీర్పు తర్వాత..



# స్థానిక ఎన్నికలపై నిర్ణయం

మరోమారు కేబినెట్‌లో చర్చిస్తాం వివరాలు వెల్లడించిన మంరతి పొంగులేటి

- న్యాయ నిపుణులతో చర్చించి తుది నిర్ణయం
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీర్మానం
- స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత
- గవర్నర్ ఆమోదంతో త్వరలో ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ
- ఎస్ఎల్‌బీసీ సొరంగంలో టీబీఎంకు స్వస్తి..
- సరికొత్త డ్రిల్లింగ్ పరిజ్ఞానంతో తవ్వకాలు
- 1,500 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటు

**హైదరాబాద్: ,మనసాక్షి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎన్నికల నిర్వహణపై వచ్చే నెల 7వ తేదీన తుది నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం.. ఈ విషయంలో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై న్యాయ నిపుణుల సలహాల ప్రకారం ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం గురువారం రాష్ట్ర సచివాలయంలో సుదీర్ఘంగా సమావేశమై పలు అంశాలపై చర్చించింది.

అనంతరం రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సచివాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై నవంబర్ 3న హైకోర్టులో జరగనున్న విచారణలో వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. నవంబర్ 7న మళ్లీ మంత్రివర్గ సమావేశం నిర్వహించి రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని కేబినెట్ తీర్మానించినట్లు వివరించారు.

ఎస్ఎల్‌బీసీలో టీబీఎంకు స్వస్తి

శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) ప్రాజెక్టు సొరంగం తవ్వకాల కోసం ఇప్పటి వరకు అనుసరించిన టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) విధానాన్ని పక్కనబెట్టి, అత్యాధునిక డ్రిల్లింగ్ మిగతా 2లో

"బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. హైకోర్టులో వచ్చేనెల 3న కేసు విచారణ ఉంది. ఉన్నత న్యాయస్థానం తీర్పు వచ్చిన తర్వాత కేబినెట్‌లో చర్చించి స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. వచ్చేనెల 7న మళ్లీ కేబినెట్ సమావేశం ఉంటుంది. రాష్ట్రంలోని నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణయించాం.



# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

- 'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి.
- పభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది
- పార్టీ నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు.




**హైదరాబాద్:,మనసాక్షి:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. "కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" మిగతా 2లో




# డీజీపీ కార్యాలయం ముట్టడికి భాజపా నేతల యత్నం

**హైదరాబాద్:,మనసాక్షి:** నగర శివారు పోచారం ఐటీ కారిడార్‌లో గోసంరక్షకుడు సోనూసింగ్‌పై కాల్పుల ఘటన నేపథ్యంలో భాజపా నేతలు ఆందోళనకు దిగారు. లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయం ముట్టడికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కార్యాలయం వద్దకు వచ్చిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతో పాటు పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. భాజపా నేతల ఆందోళనతో లక్డీకాపూల్, అసెంబ్లీ ప్రాంతాల్లో ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. వాహనాల రాకపోకలను పోలీసులు క్రమబద్ధీకరించారు.



2లో

# రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

ఎవరికీ వచ్చినట్లు వారు దోచుకుంటున్నారు

కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు

సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత** 2లో



**వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు** 2లో



**కాకినాడ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడి ఆత్మహత్య** 2లో

# మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం

బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**విజయనగరం:,మనసాక్షి:** బంగ్లాదేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎనిమిది మంది జిల్లా మత్స్యకారుల ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే విదేశాంగ శాఖ మంత్రితో సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ ఎంబసీతో నిరంతర సంప్రదింపులు, నిశిత పరిశీలన చేస్తున్నామని తెలిపారు. సముద్ర భద్రత, చట్టం, రక్షణ వ్యవహారాలు చూసే కోస్ట్ గార్డ్ వ్యవస్థతో ఈ సమస్యపై మాట్లాడామని రామ్మోహన్ నాయుడు లేఖలో వివరించారు. బంగ్లాదేశ్ కోస్టు గార్డుల చెరలో విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులు చిక్కుకున్నారు. పూసపాటిరేగ మండలం తిప్పలవలస, భోగాపురం మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామాలకు చెందిన వీరు బ్రతుకుదెరువు కోసం వైజాగ్ కు వలస వెళ్లారు. సముద్రంలో చేపల వేట కొనసాగిస్తూ అక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 13న విశాఖ చేపలరేవు నుంచి మరబోటుపై సముద్రంలోకి వేటకు వెళ్లారు. ఈ నెల 14న అర్ధరాత్రి 2 గంటల సమయంలో వారు దారితప్పి బంగ్లాదేశ్ కోస్టు గార్డ్ పరిధిలోకి ప్రవేశించారు.

# అబుదాబిలో పలువురు పారిశాపారిశ్రామికవేత్తలతో భేటీ



బిజీబిజీగా చందబ్రాబు రెండోరోజు పర్యటన

**అమరావతి,మనసాక్షి:** రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనను కొనసాగిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం అబుదాబీలో పర్యటించారు. అబుదాబీలోని పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో సీఎం నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మొత్తం తొమ్మిది కీలక మీటింగ్‌లు, విజిట్‌లలో సీఎం చంద్రబాబు బృందం పాల్గొనుంది. ముఖ్యంగా పెట్టుబడులపై స్థానిక పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ అహ్మద్ జైసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈఓ మన్సూర్ అల్ మన్సూరీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ విభాగం చైర్మన్ ఖలీఫా ఖౌరీతో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, పారిశ్రామిక భాగస్వామ్యాలు,టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి.అదే విధంగా లులూ గ్రూప్ సీఎండీ యూసఫ్ అలీ, అగితా గ్రూప్ సీఈఓ సల్మీన్ అల్ మెరీ, మస్దార్ సిటీ సీఈఓ మహ్మద్ జమీల్ అల్ రమాహితో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో రిటైల్, ఇంధనం, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులలో పెట్టుబడులపై చర్చ జరగనుంది.అబుదాబీలోని యాస్ ఐల్యాండ్ పర్యాటక ప్రాజెక్టులను సందర్శించి, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా ఆలోచనలు పంచుకోనున్నారు. చివరిగా, భారత కౌన్సిల్ జనరల్ నివాసంలో ముఖ్యమంత్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు చంద్రబాబు హాజరుకానున్నారు.



**ముంబైలో అగ్ని ప్రమాదం** 2లో

# హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్: నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.7 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశామన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న నిందితుల్ని అరెస్టు చేశామని.. సుమారు 908 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని.. బహిరంగ మార్కెట్లో దీని ధర రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర నాసిక్ వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఏ1 మొహమ్మద్ కలీం ఉద్దీన్ డ్రైవర్ / గంజాయి ట్రాన్స్‌పోర్టర్, ఏ2 షేక్ సోహైల్, ఏ3 మొహమ్మద్ అఫ్జల్ ఏ అబ్బులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రహమాన్, ఒడిస్సాకు చెందిన జిథు , శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ గంజాయిని కొనుగోలు చేస్తున్నాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరిలో మారుమూల అటవీ ప్రాంతంలో సురేష్ , జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని.. గంజాయి సరఫరాలో రెహమాన్ ప్రధాన రవాణాదారుడుగా వ్యవహరిస్తున్నాడని చెప్పారు. రిసీవర్ మహేష్ ఒడిశాలోని జిథు, సురేష్ వద్ద గంజాయి సేకరించారన్నారు. ఐషర్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని చెప్పారు. గంజాయిని (28) హెచ్‌డీపీఈ సంచుల్లో నింపి, వాటిని జీడిపప్పు కింద దాచిపెట్టి టార్పాలిన్‌తో కప్పి రవాణా చేస్తున్నారని వివరించారు. హైదరాబాద్ మీదుగా నాసిక్, మహారాష్ట్ర వైపు రవాణా చేస్తున్నారన్నారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. ప్రధాన నిందితుడు సురేష్ ఒక్క ట్రిప్‌కు రూ. 3 నుంచి 5 లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్‌కు ఆఫర్ చేశాడని.. అందుకే గంజాయి సరఫరాకి దాంతో రెహమాన్ అంగీకరించాడన్నారు. నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో తేలిందని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పేర్కొన్నారు.

## కాకినాడ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడి ఆత్మహత్య

అమరావతి: కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికపై నిన్న నారాయణరావు అనే వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడు. నిందితుడు తాను బాలికకు తాతయ్యనని చెప్పి పాఠశాల నుంచి తీసుకెళ్లాడు. తోటలోకి తీసుకెళ్లగా, స్థానికుడు నిలదీయడంతో ఈ విషయం బయటపడింది. బాధితురాలి బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయమూర్తి ముందు హాజరు పరిచేందుకు రాత్రి తీసుకువెళుతుండగా టాయిలెట్ వస్తుందని చెప్పిన నారాయణరావు.. చెరువులో దూకాడు. రాత్రంతా వెతికినా డెడ్ బాడీ దొరకలేదు. ఉదయం ఫైర్ , పోలీస్ సిబ్బంది గజ ఈతగాళ్లతో వెతకగా బాడీ దొరికింది. నారాయణరావు చేసిన తప్పుకి పశ్చాత్తాపంతో సిగ్గుపడి ఆత్మహత్య ప్రయత్నం చేసి ఉండొచ్చు లేదా అనుకోకుండా చెరువులో పడిపోయి ఉండొచ్చు అని భావిస్తున్నాం అన్నారు పోలీసులు. స్కూల్ ఎదుట ఆందోళనకు దిగిన బాలిక బంధువులు తాతయ్యనని చెబితే ఎలా పంపించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు స్కూల్ ప్రిన్సిపాల్‌ను కూడా విచారించారు.

## బాలికపై అత్యాచారం కేసులో నిందితుల అరెస్టు

అమరావతి: సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులు పాము అజయ్‌తోపాటు అతని స్నేహితుడు కె. సత్యస్వరూప్‌ను అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి సౌత్ జోన్ డీఎస్పీ భవ్య కిషోర్ వెల్లడించారు. గురువారం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ.. నిందితుడు అజేయ్ ఐటీఐ చదివాడని తెలిపారు. అతడు ఉత్సవాలు, ఊరేగింపుల్లో గారడీ డాన్సులు చేస్తుంటాడని వివరించారు. నిందితుడు అజయ్‌పై ఇప్పటికే ఆలమూరు పోలీసుస్టేషన్‌లో పలు కేసులు నమోదై ఉన్నాయన్నారు. నిందితుడికి సహకరించిన సత్య స్వరూప్ రావులపాలెంలో సెలూన్ నడుపుతున్నాడని చెప్పారు. అక్టోబర్ 20వ తేది సాయంత్రం 5 గంటలకు దీపావళి వేడుకల కోసం క్రాకర్స్ కొనుక్కోవటానికి బాలిక హాస్టల్ నుంచి బయటకు వచ్చిందన్నారు. ఆ బాలికను బైక్‌పై నిందితులు రైల్వే స్టేషన్ సమీపంలోని లాడ్జిలోకి తీసుకు వెళ్లారని పేర్కొన్నారు. అనంతరం ఆ బాలికపై అజయ్ అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. ఆ తర్వాత ఆమెను హాస్టల్ వద్ద దింపి వెళ్లిపోయారని చెప్పారు. ఈ కేసులో నిందితులపై కిడ్నాప్, అత్యాచారం, పోక్సో కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ భవ్య కిషోర్ వివరించారు.

## ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు

యాదగిరిగుట్ట: రాష్ట్రంలో 19 ఏళ్ల క్రితం ఎన్జీవోగా పుట్టిన తెలంగాణ జాగృతి సంస్థ ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీన రసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ జాగృతి సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ గా ఉన్నా ప్రజల సమస్యలపై గళ మెత్తిందన్నారు. ఇకపైనా అదే వైఖరిని కంటిన్యూ చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల తరపున మాట్లాడామని, ఏం చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో తెలంగాణ జాగృతి తన గళాన్ని వినిపించిందని అన్నారు. ప్రజల తరపున పోరాడాలంటే రాజకీయ పార్టే కానవసరం లేదన్న ఆమె.. కానీ ప్రజలు కోరుకుంటే మాత్రం తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారవచ్చని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. తెలంగాణ జాగృతి కూడా రాజకీయపార్టీగా మారడం కూడా పెద్ద విషయం కాద న్నారు. కానీ సమయం, సందర్భంగా వచ్చిన పుడు జాగృతి సంస్థ కూడా రాజకీయ పార్టీగా ఆవిర్భవించవచ్చని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల వల్ల ప్రజలకు మంచి జరగాలనేది తమ సంకల్పమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసమే ఈ నెల 25న నిజామాబాద్ లో తెలంగాణ జాగృతి జనం బాట యాత్రను ప్రారంభించి నాలుగు నెలల పాటు నిర్విరామంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. అందరి సలహాలు, సూచనలతో యాత్రను నిర వ్హిస్తున్నట్టు చెప్పారు.

## అధికారులపై ఒత్తిడితోనే వీఆర్ఎస్‌లు : ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్: రేవంత్‌రెడ్డి పాలనలో ఐఏఎస్ అధికారులు భయపడుతూ ఉద్యోగాలు చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ ఆరోపించారు. వారి స్వార్థం కోసం అధికారులపై ఒత్తిడి తేస్తున్నారని మండిపడ్డారు. ఇదివరకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు లేవని పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ వీఆర్ఎస్ తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలిపై అనుమానాలకు తావిస్తోందని అన్నారు. రిజ్వీ ఎందుకు వీఆర్ఎస్ తీసుకోవాల్సి వచ్చిందో రాష్ట్ర ప్రభుత్వం జవాబు చెప్పాలని డాక్టర్ లక్ష్మణ్ ప్రశ్నించారు. 'మంత్రులు ఒత్తిడికి లొంగకపోతే వాళ్లని బలి చేస్తారా..?' అని ఆయన దుయ్యబట్టారు. 'మీ స్వార్థం కోసం అధికారులని వేధిస్తారా..?' అని లక్ష్మణ్ ఘాటుగా విమర్శించారు. ఇంకా విచారణ పేరుతో సీనియర్ ఐఏఎస్ అధికారిని వేధించడం తగదని ఆయన హితవు పలికారు. ఒకవేళ తప్పుచేసి ఉంటే ఇన్నిరోజులు ఎందుకు మాట్లాడలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని, మంత్రులను ఆయన నిలదీశారు.

## వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత 12గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నా గర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని తెలిపింది. శుక్రవారం ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పే ర్కొంది. కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు.. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నా రాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం



అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్.కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్ .జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

# రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, ఆప్తుడు రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ముఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రినీ పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. కాంగ్రెస్ అవినీతికి ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారని అన్నారు. వీరి వాటాల పంచాయతీలో మాకు భాగస్వామ్యం వద్దు, మాకు సంబంధం లేదంటూ అధికారులు పారిపోతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాదిరి అధికారులకు శిక్ష కూడా పడుతుందని పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వేల కోట్లు సంపాదిస్తుంటే, మేము వందల కోట్లయినా సంపాదించవద్దా అని మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. పారిశ్రామికవేత్త నెత్తిన గన్ను పెట్టి బెదిరించారు అని పోలీసులు వెతుకుతున్న నిందితుడిని అరెస్టు చేయొద్దంటూ మంత్రిగారి కుమార్తె ఆపితే.. స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని వెళ్ళిపోయినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు ఎందుకు లేవని నిలదీశారు. రెండు మూడు రోజులపాటు తిట్టుకొని సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఇద్దరు కలిసి శాలువాలు కప్పుకుని స్వీట్లు పంచుకున్నారని మండిపడ్డారు. వాటాల పంచాయితీ, అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ ఇవన్నీ కూడా కాంగ్రెస్ ఇంటి పంచాయతీ లెక్క మారిపోయాయన్నారు. రాష్ట్రంలో మాఫియా రా జ్య వే ం లం త ం ంటే, మంత్రులు, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇంత రాచకం కొనసాగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. పరిశ్రమల యజమానులకు తుపాకీలు పెట్టినప్పుడు, వాటాల పంచాయతీతోనే వ ం ం ( త ం ల ం బజారుకెక్కినప్పుడు, సీనియర్ అధికారులు పారిపోతుంటే.. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం ఏం చేస్తున్నది? అని ప్రశ్నించారు. పోలీసులు మాత్రం గన్ ఇచ్చింది కొండా మురళి, బెదిరించింది కొండా సురేఖ, ఓఎస్డీ సుమంత్ అని చెప్తున్నారని, రెండు అంశాల్లో కూడా బెదిరింపులు గన్నుతో జరిగాయనేది వాస్తవం. కానీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. మా కార్యకర్తలను జైల్లో పెట్టిన పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజంగా డీజీపీకి నిజాయితీగల పేరు ఉంటే గన్నుల బెదిరింపు వ్యవహారంలో చర్యలు తీసుకుని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ అంశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిని విచారణ చేసి ఆయన అభిప్రాయాన్ని రికార్డు చేయాలని కోరారు. సుమంత్‌ను విచారించి నిజానిజాలు బయటపెట్టాలన్నారు. ఈ మొత్తం గన్నుతో గురిపెట్టిన సంఘటనలో కచ్చితంగా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సోదరుడు 15 ఎకరాలు, కొండా సురేఖ 15 ఎకరాలు తీసుకొని మొత్తం 30 ఎకరాల భూమి పంచాయితీ పెట్టుకున్నారు మంచిరేవులలో. ఈ భూమి మొత్తం నాకు కావాలంటే, నాకు కావాలి అని మంత్రి, రేవంత్ రెడ్డి, కొండా సురేఖ కొట్లాడుతున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మొత్తం బయటపెట్టుకొని తిరిగి రాష్ట్రానికి ఏం సందేశం ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ?. గతంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుక్కలు చింపిన విస్తరులా చేస్తారు అని. మంత్రులు కాంట్రాక్టులు, కమిషన్ల వ్యవహారాన్ని ఇంటి పంచాయితీగా మార్చారు. పొంగులేటి నా టెండర్లలో తలదూర్చారని మంత్రి కూతురు స్వయంగా చెప్పింది. బెదిరింపులు, టెండర్ల రిగ్గింగు ఇంత బహిరంగంగా దేశ చరిత్రలో ఏనాడు జరగలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ చేశాను అనే మంత్రి కూతురు చెప్పినప్పుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని పిలిచి పోలీసులు విచారించరా?. ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని దక్కన్ సిమెంట్ కంపెనీ యజమానిపైన గన్ను గురిపెట్టినప్పుడు కనీసం ఉత్తమ్ కుమార్ రెడ్డిని, రోహిన్ రెడ్డిని, సుమంత్‌ను ఎవర్ని కూడా పోలీసులు విచారించలేదు. ఇంత దారుణంగా బహిరంగంగా అవినీతి అంశంపైకి వచ్చినా, బెదిరింపులు బయటపడినా బీజేపీ నేతలు స్పందించడం లేదు. తెలంగాణలో బీజేపీ-కాంగ్రెస్ జాయింట్ వెంచర్ పరిపాలన నడుస్తున్నది. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు, అమిత్ షా వంటి వాళ్ళు ఎవరు కూడా మాట్లాడడం లేదు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు కూడా మౌనంగా ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ ఏమాత్రం కాపాడలేదని మేము చెప్తున్నాం. కాంగ్రెస్ పరిపాలనలో పరిపాలన లేదు, ప్రజా పాలన లేదు. కేవలం అరాచకాలు, అవినీతి, బెదిరింపులు, కమీషన్లు, టెండర్ల రిగ్గింగ్ అన్నీ నడుస్తున్నాయి.

## గోసంరక్షకుడు సోనూ సింగ్‌పై కాల్పులు బాధాకరం

హైదరాబాద్: గోసంరక్షణ చేస్తున్న సోనూ సింగ్ అలియాస్ ప్రశాంత్ సింగ్‌పై కాల్పులు జరగడం బాధాకరమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. పోచారం కాల్పుల ఘటనలో గాయపడిన ఆయన్ను బండి సంజయ్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఓట్లు, డబ్బుల కోసమో ప్రశాంత్ సింగ్ ఇలా చేశారని చెప్పడం సరికాదని పేర్కొన్నారు. చేసిన వ్యాఖ్యలను పోలీసులు, సీఎం వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలోనూ గోవులు, గో రక్షకులకు రక్షణ లేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీరు కూడా గోరక్షకుల పట్ల సరిగా లేదని చెప్పారు. ఈ ప్రభుత్వంలో మంత్రులే కొట్లాడుకుంటున్న పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. సర్కార్ నిలబడుతుందా.. కుప్పకూలుతుందా తెలియని పరిస్థితి నెలకొందని చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు.

## హైకోర్టు తీర్పు తర్వాత.. స్థానిక ఎన్నికలపై నిర్ణయం

పరిజ్ఞానంతో మిగతా పనులు పూర్తిచేయాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. దివాళా పరిష్కార ప్రక్రియను ఎదుర్కొంటున్న నిర్మాణ సంస్థ జయప్రకాశ్ అసోసియేట్స్‌తో గతంలో చేసుకున్న ఒప్పందాన్నే కొనసాగిస్తూ ప్రభుత్వంపై అదనపు భారం పడకుండా 2026 చివరి నాటికి లేదా 2027 ప్రారంభం నాటికి లేదా 2028 జూన్‌లోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. జలయజ్ఞంలో భాగంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి శ్రీశైలం జలాశయం నుంచి గ్రావిటీ ద్వారా ఫ్లోరైడ్ బాధిత నల్లగొండ జిల్లాకు 30 టీఎంసీల కృష్ణా జలాలను తరలించి 3.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడానికి ప్రారంభించిన ఎస్ఎల్‌బీసీ సొరంగ నిర్మాణం ప్రాజెక్టును గత బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. 44 కి.మీ.ల సొరంగం తవ్వాల్సి ఉండగా, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 31%-%32 కి.మీల తవ్వకాలు జరిగాయని, ఆ తర్వాత 10 ఏళ్లలో బీఆర్ఎస్ సర్కారు 2%-%2.5 కి.మీ.ల మేర మాత్రమే తవ్వకాలు జరిపిందని విమర్శించారు. ప్రపంచంలోనే అతి పొడువైన 44 కిలోమీటర్ల సొరంగంలో రెండు వైపుల నుంచి ఇప్పటివరకు 35 కిలో మీటర్ల సొరంగం తవ్వకం పూర్తయింది. మిగిలిన 9 కిలోమీటర్ల సొరంగం తవ్వడానికి అటవీ, పర్యావరణ, వన్య ప్రాణులకు ఇబ్బంది లేకుండా అత్యాధునిక పరిజ్ఞానాన్ని వాడాలని కేబినెట్ తీర్మానించింది. 1,500 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజీ యూనిట్లు...

రాష్ట్రంలో 1,500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు రాష్ట్ర కేబినెట్ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఈ యూనిట్లను ఎక్కడ ఏర్పాటుచేయాలనే అంశంపై విద్యుత్ శాఖ తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించింది. రామగుండంలో 52 ఏళ్ల క్రితం నిర్మించిన 62.5 మెగావాట్ల థర్మల్ బీ%-%స్టేషన్‌ను తొలగించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఇప్పుడున్న విద్యుత్తు అవసరాలు, రాబోయే పదేళ్ల విద్యుత్ డిమాండ్ అంచనాలకు అనుగుణంగా భవిష్యత్తు ప్రణాళిక తయారు చేయాలని విద్యుత్ శాఖను కేబినెట్ ఆదేశించింది.

# ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్

**ధర్మారం, అక్టోబర్ 23,మన సాక్షి:**



ధర్మారం మండలంలో పి హెచ్ సి మేడారం పరిధిలోగల అన్ని గ్రామాలలో ,క్షయ వాదిగ్రస్తులకు గుర్తించడానికి ప్రధానమంత్రి టిబి ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించబడును, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ డి ఎం హెచ్ ఓ , పెద్దపల్లి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జరిగే పి ఎస్ సి నంది మేడారంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది, అని వైద్యాధికారు తెలిపారు.

జనవరి 2025 నుండి టిబి ముక్త భారత్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం ఏమనగా, త్వరగా టిబి గ్రాస్తులను గుర్తించి వారికి స్వత్తర చికిత్స వ్యాధిగ్రస్తులకు సపరేట్ గా ఉండడం సమాజం నందు అందులో భాగంగా స్వామి కల్పించు ఈ సంవత్సరం చివరి వరకు టిబి ని నిర్ధారించాలని ఆ ఉద్దేశం, తో అందులో భాగంగా పి ఎస్ సి పరిధిలోని అన్ని గ్రామాలలో ఆశ కార్యకర్తల అందుబాటులో ఉండి టిబి వ్యాధి సోకే అవకాశం కల గ్రూప్లను గుర్తించినారు, గత ఐదు సంవత్సరాల నుండి టిబి వ్యాధితో బాధపడి చికిత్స తీసుకున్నా వారు గత మూడు సంవత్సరాల నుండి టీబీ వ్యాధిగ్రస్తులకు గల సన్నిహితులు, గుర్తించి 60 , సంవత్సరాల పైబడిన వారు, బిఎంఐ 18.5 కంటే తక్కువ ఉన్నవారు స్వయాన వేదిక పొగ తాగేవారు , లమధుమోహ వ్యాధిగ్రస్తులు స్వయానివేదిక ఆల్కహాల్ తాగే సేవించేవారు,ఈ యొక్క వలరేబుల్ పాపులేషన్ పిహెచ్సి పరిధిలో 11 299 మందిని గుర్తించడం జరిగింది, వీరందరికీ గత నాలుగు నెలల నుండి వాహనం ద్వారా గ్రామాల నుండి వ్యక్తులను తీసుకువెళ్లి పెద్ద పల్లి జి జి హెచ్ లో ఎక్రేస్ పరీక్షలు చేయించడం జరిగినది, ఇప్పటివరకు 67 ,టిబి పాజిటివ్ కేసులు నిర్ధారణ కావడం జరిగింది, టిబి చికిత్స తీసుకున్నా వారికి పోషకాహారం తిట్లు ప్రతి నెల చికిత్స పూర్తి మేరకు అందజేస్తున్నాము, ఈ కార్యక్రమ భాగంగా గ్రామాల వారిగా మొబైల్ ఎక్రేస్ గా ఏ గ్రామాల ఏ రోజు అనేది ప్రకటన జత చేస్తున్నామనీ,ఈ విషయమును పీఎస్సీ మేడారం వైద్యాధికారి ఆకేం తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయాలి

**నేలకొండపల్లి, అక్టోబర్ 23,మన సాక్షి:**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శర వేగంగా పూర్తి చేయాలని పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో ఇందిరమ ఇళ్ల నిర్మాణాల పై సమీక్ష సమావేశం ను నిర్వహించారు. పంచాయతీల వారీగా ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి కార్యదర్శులు, గృహా నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పాలేరు నియోజకవర్గంలో ఆదర్శంగా ఉండేలా నిర్మాణాలు ఉండాలని సూచించారు. బిల్లుల మంజూరు విషయంలో సాంకేతిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించిట్లు తెలిపారు. ఇళ్ల సమస్యల పై మంత్రితో చర్చించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏ గ్రామంలో ఏ స్థాయిలో ఉన్నాయో.. బిల్లుల విషయం తదితర సమస్యల పై క్షేత్ర స్థాయిలో తెలుసుకోవాలని సూచించారు. గృహా నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాల కు సిద్ధం చేయాలని సూచించారు. నిర్మాణాల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్. శివ, హౌజింగ్ ఏఈ లింగా. పంచాయతీ కార్యదర్శులు బైరం దినేష్కుమార్. రవి, ఇబ్రహీం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్య పై పట్టు సాధించాలి



**నారాయణపేట టౌన్,అక్టోబర్ 23, మన సాక్షి :**

విద్యార్థులు సాంకేతిక విద్యపై పట్టు సాధించాలని నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాల ఎచ్ ఎం.భారతి అన్నారు. గురువారం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ బుక్ ఆన్ డిజిటల్ లార్నింగ్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఏ బుక్ఆన్ డిజిటల్ లర్నింగ్ పుస్తకాలు ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పుస్తకాలలో డాటా సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ థింకింగ్ డిజిటల్ సిటిజన్షిప్ అనే అంశాలు ఉన్నాయని తెలిపారు.ఆ అంశాలను విద్యార్థులకు తెలియజేసినచో నేటి సమాజంలో శాస్త్ర రంగంలో అభివృద్ధి చెందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ మంగళ, మధుసూదన్, హెచ్ భాను ప్రకాష్, లక్ష్మణ్, ప్రతాప్, నరసింహ, నిర్మలా, శశిరేఖ, శిరీష, శ్రీదేవి పాల్గొన్నారు.

## ఐకమత్యానికి సదర్ ఉత్సవాలు ప్రతీక



**మేడ్చల్,అక్టోబర్ 23,మన సాక్షి:**

సదర్ ఉత్సవాలు ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి అన్నారు. నేరేడ్ మెట్ లో నిర్వహించిన సదర్ ఉత్సవాలకు బుధవారం రాత్రి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దున్నరాజులకు పూజలు చేశారు. అనంతరం యాదవ కుటుంబీకులతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదర్ ఉత్సవాలు ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేపీసీ వెంకన్న, మేకల రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, తులసి సురేష్, హేమంత్ రెడ్డి, సంపత్ యాదవ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ప్రణాళికలకై గ్రామ సభలు



**మందమర్రి రూరల్,అక్టోబర్ 23, మన సాక్షి:**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీనిధులనుండి వివిధ రకాలఅభివృద్ధి గాను మందమర్రి మండల పరిధిలోని సారంగపల్లిలో గురువారం రోజు గ్రామ సభ నిర్వహించి తీర్మానం చేయడం జరిగినది గ్రామ పంచాయతీకి ఒక కోటి 35 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రాయమల్లు తెలియజేశారు.ఈ పనులను 2025 .26 బడ్జెట్ గాను ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు.గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు ఈ నిధులను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సారంగపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తిరుపతి పంచాయతీ కార్యదర్శి సవ్య గ్రామస్తులు పాల్గొన్నారు

## వ్యవసాయ కూలీలకు భరోసా అమలు చేయాలి

**నేలకొండపల్లి, అక్టోబర్ 23,మన సాక్షి:**




ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఇచ్చినట్లుగా భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలందరికీ కూలి భరోసా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు కేవీ రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం దుగ్గి నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో కూలీల సహకారం లేకుండా రైతులు ఏ ఒక్క పంటలు పండించలేరని అన్నారు. రెక్కల కష్టమే ఆస్తిగా భావించి కూలి చేసుకొని జీవనం సాగించే గ్రామీణ పేదలకు, కుటుంబానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనిలో కొత్త రేషన్ కార్డు కుటుంబాలకు, జాబు కార్డు ఇచ్చి పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి నరసింహారావు, పెదపాక మల్లేశ్వరరావు, గంజికుంట్ల వెంకటయ్య, షేక్ మైమద్, గడిపూడి వెంకటేశ్వర్లు, గరికపాటి మధు, అంగడాల వెంకటప్పయ్య, కొలికపొంగు వెంకటనర్సు, సామల మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## ధర్మారం నూతన నగర కార్యవర్గం ఎన్నిక

**ధర్మారం ,అక్టోబర్ 23,మన సాక్షి:**



ఏబీవీపీ,ధర్మారం నగర శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఎఫ్ ఎస్, రాష్ట్ర కో కన్వీనర్ ఓమేష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఎస్, రాష్ట్ర కో కన్వీనర్ ఓమేష్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 77 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించింది. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. అనంతరం రాష్ట్ర కో కన్వీనర్ ఓమేష్ నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించారు. ధర్మారం నూతన నగర కార్యదర్శిగా అకుల వంశీ. నగర ఉపాధ్యక్షులు గా , ఎం రఘు , వివేక్, కె సందీప్ , జి శవన్య నగర సంయుక్త కార్యదర్శిలు గా బి అవినాష్, బి మనోజ్, కె సిద్ధార్థ, బి శివర్ధన్ , సోషల్ మీడియా ఇంచార్జ్ గా టి రవికుమార్ , నగర కార్యవర్గ సభ్యులు గా ఎం రష్మిత, డి హరీష్, ఎం రిషిత్, పి రాజేందర్, పి సాయి చరణ్, ఐ శ్రవణ్,ఎస్ ఎఫ్ డి, కన్వీనర్ గా అక్షిత, ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా జె రాకేష్ , నియమించారు. అనంతరం నగర కార్యదర్శి అకుల వంశీ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ముందుండి జాతీయ భావాలలో పెంపొందించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని తెలియజేశాడు. నగర కార్యదర్శి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్, రాష్ట్ర కో కన్వీనర్ ఓమేష్ , ఎబివిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుకు ప్రాణం పోసిన వెటర్నరీ సిబ్బంది

**నారాయణపేట టౌన్,అక్టోబర్ 23, మన సాక్షి :**



ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆవుకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గోరక్ష సభ్యులు సిబ్బంది సహకారంతో ప్రాణం పోశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ సమీ పంలో ఓ ఆవు బిడ్డకు జన్మనిచ్చింది. ఇదే సమయంలో కడుపులో నుంచి గర్భసంచి కిందపడిపోయి ప్రాణాపా స్థితిలో కొట్టుమిట్టాడుతూ కనిపించింది. గమనించిన విశ్వహిందూ పరిషత్, బజ రంగ్దళ్ గోరక్ష సభ్యులు నారాయణపేట వెటర్నరీ అధికారు లకు సమాచారం చేరవేశారు. వెంటనే సంచార పశు వైద్య వాహనం వెటర్నరీ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సుమారు రెండు గంటల పాటు చికిత్సలు చేశారు. కడుపులో నుంచి బయటపడిన ఆవు గర్భసంచిని తిరిగి కడుపులోకి చేర్చారు. అక్కడనే సెలైన్ పెట్టి ఆవుకి ప్రాణం పోశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరి షత్ నాయకులు మాట్లాడు తూ ఎవరైనా ఆవులను యజ మానులు రోడ్లపై వదిలేస్తే అట్టి ఆవులను విశ్వహిందూ పరిషత్ స్వాధీనం చేసుకొని ఆవుల యజమానులపై ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆవులు ప్రాణాపాయస్థితికి చేరినప్పటికీ స్పందించకపోతే ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు.కాగ ఆవుకు ప్రాణం పోసిన వెటర్నరీ సిబ్బంది చంద్రశేఖర్, ఉమేష్, శివ, భీమ్ రెడ్డి లను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించారు. కన్న శివకుమార్, డాక్టర్ మదన్మోహన్ రెడ్డి, వడ్ల శ్రావణ్, మిస్కిన్ సందీప్, మిర్చి వెంకటయ్య, నరేష్, సతీష్ అనిల్, చక్రి, శివ, అరవింద్,నగేష్, తిరుపతి, నాని, మద్దూరు సవీన్, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన

**మందమర్రి,అక్టోబర్ 23,మన సాక్షి:**



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాలను పురస్కరించుకొని, మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం 'ఓపెన్హౌస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, మందమర్రి ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల (ఫిల్టర్ బెడ్ ఏరియా) విద్యార్థినీ–విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై య్యారు ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు, సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. చట్టాన్ని గౌరవించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సైబర్ నేరాల తీరు, మోసగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే ఫిర్యాదు చేసేందుకు ఉన్న 1930 నంబరు గురించి వివరించారు.గంజాయి, డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, భయంకరమైన పరిణామాలపై హెచ్చరించి,వా బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, షీ టీమ్ పనితీరు గురించి వివరించారు. పోలీసు విధులు, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ వంటి విభాగాల బాధ్యతలను క్లుప్తంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై మాజీద్ ఖాన్, మిలింద్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## టీఆర్పీ ముఖ్య నాయకుల సమావేశం

**కరీంనగర్ అక్టోబర్ 23,మన సాక్షి:**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టీఆర్పీ) ముఖ్య నాయకుల సమావేశం కరీంనగర్ లోని ఐబిఎగార్డెన్ లో ఘనంగా నిర్వహించ బడింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ పై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీఆర్పీ బలమే తెలంగాణ భవిష్యత్తు. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ పునాదులను మరింత పటిష్టం చేయడం మన అందరి బాధ్యతని పిలుపునిచ్చారు. జిల్లాల వారీగా నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతంపై విస్తృత చర్చ జరిగింది. జిల్లా స్థాయిలో క్రియాశీలకంగా పని చేసేందుకు ఆసక్తి చూపిన నాయకుల అభిప్రాయాలను రాష్ట్ర నాయకత్వం ప్రత్యక్షంగా సేకరించింది. రాష్ట్ర కార్యవర్గం చర్చించి రెండు రోజుల్లో జిల్లాల కన్వీనర్లు, కో–కన్వీనర్ల నియామకాలను ప్రకటించనున్నట్లు మాదం రజిని కుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు ఉత్సాహభరితంగా పార్టీ బలపరచడం పై తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశం టీఆర్పీ శక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, పార్టీ విస్తరణకు నూతన దిశను చూపిందని నాయకులు పేర్కొన్నారు.

## గోరక్షక్ పై కాల్పులు జరపడం బాధాకరం

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 23, మన సాక్షి :**

మేడ్చల్ జిల్లా పోచారం కు చెందిన గోరక్ష క్ ప్రశాంత్ సింగ్ పై అలియాస్ (సోనూ సింగ్) పై కొంతమంది పశువుల వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా చంపేందుకు కుట్రలో భాగంగా యానంపేట సమీపంలోని ఓ నిర్మానుష్య వెంచర్ లోకి తీసుకువెళ్లి ప్రశాంత్ సింగ్ పై దుండగులు కాల్పులు జరపడాన్ని నారాయణపేట విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, గోరక్ష సభ్యులు తీవ్రంగా ఖండించారు. గోసంరక్షణ చేస్తున్న వ్యక్తులపై ఇలాంటి దాడులు జరగడం బాధాకరమన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. హిందూ ధర్మ రక్షకులపై ఇలాంటి దాడులకు పాల్పడితే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## విఓఏల గౌరవ వేతనాన్ని రూ.18 వేలకు పెంచాలి

**అందోలు, అక్టోబర్ 23, మన సాక్షి:**



వీఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వీఓఏల సంఘం అధ్వర్యంలో గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల జోగిపేటలో జరిగిన వీఓఏల మహసభలో ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గాన్ని మంత్రి అభినందించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. విఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, రూ.20 లక్షల ఆరోగ్యభీమా, ప్రమాద భీమా కల్పించాలని, గౌరవ వేతనాన్ని రూ.18వేలకు పెంచాలని కోరారు. ప్రభుత్వం తరపున జిల్లాలోని వీఓఏలకు ఐడీ కార్డులను అందించాలని కోరారు. మంత్రి దామోదర్ విఓఏల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా విఓఏల సంఘం అధ్యక్షుడు నగేష్, ప్రధాన కార్యదర్శి అంజనేయులు,జిల్లా ఉపాధ్యాక్షులు మల్లయ్య, కమిటీ సభ్యులు చంద్ర కళ, నరేందర్తో పాటు పలువురు పాల్గొన్నారు.

# శబరిమల పాదయాత్రికులకు అయ్యప్ప దీవెనలు అందించాలి

## ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,అక్టోబర్ 23,మన సాక్షి:**



హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి కార్తీక మాసంలో ప్రతి ఇంటా కొలువై ఉండి కోరిన కోరికలు తీర్చే దైవంగా భక్తులు కొలుస్తూ మాలాధారణ ధరించి 41 రోజులు కఠిన దీక్షతో పూజలు చేసి భక్తులు స్వామి దర్శనానికి వెళ్లడం ఎంతో విశేషంఅని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు అన్నారు. గురువారం చింతపల్లి మండల పరిధిలోని,గోడుకొండ్ల గ్రామం వెంకటేశ్వర నగర్ లో కొలువైన శ్రీ శబరికొండ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో జరిగిన మహా పాదయాత్ర పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దైవభక్తితో చింతపల్లి మండలం మాల్ గోడకొండ్ల గ్రామం నుండి కేరళ లోని శబరిమలకు భక్తులు చేపట్టే మహా పాదయాత్రకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఇరుముడితో వెళ్తున్న పాదయాత్ర అయ్యప్ప స్వాములకు శబరిమల చేరేవరకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందించాలని భగవంతుని కోరారు. పవిత్రమైన ఈ కార్తీకమాసంలో మాలలు ధరించి పాదయాత్ర చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా పాదయాత్రకు వెళ్లి భక్తులను మనస్ఫూర్తిగా వారు అభినందించారు. అనంతరం గురు స్వాములు చందు నాయుర్ గురుస్వామి, ఇడు కుళ్ళ భరత్ గురుస్వామి, మట్ట యాదయ్య గురుస్వామి ఎమ్మెల్యే బాలు నాయకును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతంఅలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంగిరేకుల నాగభూషణం, వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, కనిగిరి గోవర్ధన్, మద్దెల కృష్ణ గౌడ్, ముక్కామల వెంకటయ్య గౌడ్, ముడిగ మల్లేష్ యాదవ్,ఇడుకుళ్ళ రాము, మునుకుంట్ల శేఖర్ గౌడ్ వీరితో పాటు భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లెఫ్ట్ ఓవర్ ఖాళీలను భర్తీ చేయాలి

**మేడ్చల్,అక్టోబర్ 23,మన సాక్షి:**

పదోన్నతులలో మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ ఖాళీలను భర్తీ చేయాలి బిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ పదోన్నతులలో అన్ని సబ్జెక్టుల లో మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ నాన్ జాయినింగ్ ఖాళీ పోస్టులను అర్హత కలిగిన వారితో వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని పాడి గేదె మృతి..!

**వెల్దండ ,అక్టోబర్ 24, మన సాక్షి:**



వెల్దండ మండల పరిధిలోని హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై బుధవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని పాడి గేదె మృతి చెందింది. వెల్దండ మండల కేంద్రానికి చెందిన రైతు ఆలూరి లాలయ్య కు చెందిన పాడి గేదెలు బుధవారం రాత్రి తాడు తెంపుకొని రోడ్డు మీదికి వచ్చింది. హైవేపై దర్గా సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒక గేదె అక్కడికక్కడే చెందింది. మరో గేదే తీవ్ర తీవ్ర గాయాల పాలై లేవలేని స్థితిలో ఉంది. రైతు ఆలూరి లాలయ్య కుటుంబం పాడి గేదెల పై ఆధారపడి జీవిస్తున్నారు. మృతి చెందిన పాడి గేదె కు చిన్న లేగ దూడ ఉన్నది గేదె చనిపోవడంతో ఆ రైతు కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రూ. 90 వేల విలువగల గేదె మృతి చెందినందున ప్రభుత్వం తనకు ఆర్థిక సాయం అందజేయాలని బాధిత రైతు కోరుతున్నారు. ఈ ఘటన గురించి రైతు వెల్దండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం



**తుర్కపల్లి ,అక్టోబర్ 23,మన సాక్షి:**

మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి, మాదాపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గతంలో మహిళా సంఘాల సభ్యులకు నాలుగు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఉండేవని ,ఈ సంవత్సరం మహిళలకు పెద్దపీట వేయాలని ఉద్దేశంతో 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు .దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు నిర్వాహకులు, అధికారులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, తహసిల్దార్ దేశ్య నాయక్ ,ఎంపీడీవో గీతారెడ్డి , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మోహన్ బాబు నాయక్ ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, రమణ రైతులు పాల్గొన్నారు..

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

## కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ అక్టోబర్ 23,మన సాక్షి:**





పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం కరీంనగర్ పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా, డాగ్ స్క్వాడ్ (పోలీసు జాగిలాలు), ఆయుధాలు, అన్ని రకాల తుపాకులు, అల్లర్ల నియంత్రణకు వినియోగించే స్మోక్ గన్, షెల్స్, బాంబు నిర్వీర్య విభాగం యొక్క పని విధానాన్ని వివరించారు. అలాగే, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, పోలీసులు వినియోగించే కమాండ్ కంట్రోల్ వాహనం, అల్లరిమూకలను చెదరగొట్టేందుకు వినియోగించే స్మోక్ షెల్స్ ను పేల్చేందుకు వీలుగా వుండే వజ్ర వాహనంతో పాటు ప్రదర్శనలో ఉంచారు. షీ టీం, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, యాంటీ నార్కోటిక్ సెల్, ట్రాఫిక్ విభాగానికి సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థులకు వాటి గురించి పూర్తి వివరాలు అందించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలు తెలిపే స్టాల్‌ను విద్యార్థులు ఆసక్తిగా సందర్శించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో మరియు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.

# నారాయణఖేడ్ లో ఏబీవీపీ ఆందోళన

**కంగ్టి, అక్టోబర్ 23, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచినప్పటికీ విద్యార్థులకు 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖను చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఫీజు రీఎంమెంబర్స్మెంట్ విడుదల చేయాలని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాను పోలీసులు ఆందోళనకారులను లేపి వేయడంతో ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దోపిడీ చేస్తూ వదిలివేసారని ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు అవగాహన



**కొల్చారం, అక్టోబర్, 23,మన సాక్షి:**

మండల పరిధిలోని పైతర గ్రామంలో పత్తి రైతులకు కిసాన్ కాపాస్ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. పత్తి పండించిన రైతులు తమ యొక్క పత్తిని సీసీఐకు మద్దతు ధరకు అమ్మాలంటే ముందుగా ప్రతి రైతు వ్యక్తిగతంగా కపాస్ కిసాన్ అనే మొబైల్ యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని తమ యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి, స్లాట్ బుక్ చేసుకుని, స్లాట్ బుక్ అయిన తేదీకి మిల్లుకు పత్తిని తీసుకుని వెళ్లగలరు. స్లాట్ బుక్ చేసుకోకుండా వెళ్తే పత్తి కొనుగోలు చేయుటకు అవకాశం లేదు. పత్తి వేసిన రైతుల ఫోన్ నెంబర్ యాక్టివేషన్ లేనివారు ఫోన్ నెంబర్ అప్డేట్ చేసుకోవడం కోసం మీ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల దగ్గరికి వెళ్లి చేయించుకోవాల్లన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి రోజా రైతులు పాల్గొన్నారు.

# చేనేత ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 23, మన సాక్షి :**



నవంబర్ నెలాఖరు నాటికి చేనేత ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన కొనసాగుతున్న చేనేత ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులను గురువారం ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి పరిశీలించారు. డోర్స్, లైటింగ్, టాయిలెట్ బ్లాక్, సెంటర్ చుట్టూ ప్రహరీ పనులను చూసి మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సెంటర్ నమూనా మ్యాప్ ను చూశారు. నవంబర్ నెల చివరి వరకు నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. టెస్కో ఓ ఎస్ డీ హైదరాబాద్ రతన్ కుమార్,, మహబూబ్ నగర్ చేనేత జౌళి శాఖ ఏడి తో సెంటర్ పురోగతి పై చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే నెలాఖరునాటికి భవన నిర్మాణ పనులు పూర్తి కావాలని ఆమె తేల్చి చెప్పారు. కార్యక్రమంలో టి జి ఎం ఎస్ ఐ డి సి ఈఈ రవీందర్,ఏ ఈ సాయి మురారి, నారాయణ పేట చేనేత జౌళి శాఖ ఏడి బాబు, ఆర్కిటెక్చర్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు అందరూ సహకరించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు

**కరీంనగర్ అక్టోబర్ 23,మన సాక్షి:**



డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలు, పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మహిళలకు, కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలియపరిచే రంగోలీ పోటీలు నిర్వహించారు. కరీంనగర్ క్లబ్ వద్ద రోడ్డుపై ఏర్పాటు చేసిన ఈ రంగోలీ పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల యువత, విద్యార్థులు జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించేందుకు వినూత్న రీతిలో జిల్లాలో రంగోలి, వాల్ పెయింటింగ్ వంటి కార్యక్రమాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై 27 మంది మహిళలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు సబిత, నర్సింగరాణి, సుగుణ, శ్రీలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తిరుపతి, ఎన్.ఎం.బి.ఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి, మర్రి రాజేందర్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఇంచార్జ్ ఎస్సైగా కృష్ణ చైతన్య

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 23, మన సాక్షి :**



నారాయణపేట పట్టణ ట్రాఫిక్ ఇంచార్జిగా రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్యను నియమిస్తూ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా కేంద్రంలో వాహన రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం ఈ నియామకం చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. పట్టణం లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్ఐ కి సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలులో ఉండేలా, ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కృషి చేయాలని ట్రాఫిక్ ఎస్సైకి సూచనలు ఇచ్చారు.జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించేలా పోలీసులు కృషి చేయాలని అందుకు ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన బాలికకు రూ:5 లక్షలు అందజేత

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**వేములపల్లి,అక్టోబర్ 23,మన సాక్షి:**



వేములపల్లి మండల కేంద్రంలో గత నెల సాగర్ ఎడమ కాలువలో వినాయకుని నిమజ్జనం చేసి కాళ్లు కడుక్కుంటున్న సమయంలో చిన్నారి యొక్క తండ్రి అన్న ఇద్దరు సాగర్ ఎడమ కాలువలో మృతి చెందిన సంఘటన తెలిసిందే. ఈ క్రమంలో గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా అనాధగా మారిన బాలిక మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యను అనుసరిస్తున్న పున్న నిత్యకు ప్రభుత్వం అందించిన రూ. 5 లక్షల చెక్కును మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను అన్నను కోల్పోయి అనాథ బాలికతో మాట్లాడి వారి విద్య, జీవన విధానం తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహకరిస్తున్నామని అన్నారు. కష్టపడి చదివి జీవితంలో నిలదొక్కుకోవాలని, పలువురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. చెడు ఆలోచనలు చేయవద్దని, మంచి మార్గాల్లో పయనించాలని సూచించారు. ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని బాలికకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మండల తాసిల్దార్ హేమలత, మాడుగులపల్లి మండల తాసిల్దార్, డిటి కోటేశ్వరి, ఆర్ఐలు, జిపిఓలో, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వాసాలమర్రిలో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

**తుర్కపల్లి, అక్టోబర్ 23,మన సాక్షి:**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గురువారం మార్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్వలేక దుష్ప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు. వాసాలమర్రి గ్రామంలో 141 ఇందిరమ్మ ఇండ్లకు గాను 94 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. 10 ఇండ్లకు నాలుగు లక్షల వరకు బిల్లు అకౌంట్లో పడిందని అన్నారు. గ్రామంలో ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలు భవనాలు అసంతృప్తిగా ఉన్నాయని వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఇల్లు ఏ దశలో ఉంది .ఎన్ని బిల్లులు మంజూరయ్యాయి. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు .లబ్ధిదారులకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులను పిలిచి పరిష్కరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరత గతిన పూర్తి చేసుకోవాలని, లబ్ధిదారులను కోరారు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మొదటగా పూర్తి చేసుకున్న ఇంటి యజమానికి యాట పొట్టేలుతో సహా, పట్టు వస్త్రాలను అందజేస్తామని అన్నారు. .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి , తహసిల్దార్ దేశ్యనాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మట బాబు,మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమత, మాజీ ఎంపిటిసిలు కోమటిరెడ్డి సంతోషం భాస్కర్ రెడ్డి,మోహన్ బాబు నాయక్ ఓబిసి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్ , ఓ బి సి మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, నాయకులు పవన్ రాజ్ , మారగొని శ్రీరామ్మూర్తి, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, గడ్డమీది నిఖిల్ గౌడ్, విద్యుత్ ఏఈ బిక్షపతి, ఎం పీ ఓ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ తక్యుద్దీన్ , రమణ ,ఏపీఓ ఎర్ర నారాయణ, ,గ్రామస్తులు పాల్గొన్నారు..

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక

**గుర్రంపోడు,అక్టోబర్ 23, మన సాక్షి:**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన తెలుగు భాషాపాధ్యాయులు రావుల వెంకటనారాయణ గౌడ్ పల్నాడు జిల్లా సత్తెనపల్లి హెల్ప్ ఫౌండేషన్ వారి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 కు ఎంపికైనట్లు హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంచర్ల బుల్లి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును హెల్ప్ ఫౌండేషన్ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ 26వ తేదీన పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో అందజేయనున్నట్లు కంచర్ల బుల్లి బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రావుల వెంకట నారాయణ గౌడ్ మాట్లాడుతూ..గత మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి తాను చేసిన విద్యారంగ సేవలను గుర్తించి తనకు ఈ అవార్డును ప్రకటించిన హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంచర్ల బుల్లి బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ పురస్కారం తనను ఇకముందు విద్యారంగ సేవలను విస్తృతంగా అందజేయడానికి ప్రోత్సహించే విధంగా ఉందని పేర్కొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో 17వ రోజు అన్నదానం



**అనంతగిరి,అక్టోబర్ 23,మన సాక్షి:**

అనంతగిరి మండల పరిధిలోని శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీఅయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పదిహేడవ (17) రోజు సుమారుగా 500 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించినారు.దాతలుగా శాంతినగర్ మాజి సర్పంచ్ బద్దం పుల్లారెడ్డి-యశోద వారి కుమారుడు బద్దం కోటిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలోకొండపల్లి వాసు గురుస్వామి,బద్దం పుల్లారెడ్డి, ఉపేందర్ రెడ్డి, హబీబ్,పి. వీరయ్య, యరసాని కుమార్,పాలిక నరసింహా రావు,కే.కిషన్ రావు, గొర్ల పునయ్య గాదం శ్రీను తోకల మహేష్ పాల్గొన్నారు.

## తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద భారీగా గంజాయి పట్టివేత



**తూప్రాన్, అక్టోబర్ 23,మన సాక్షి:**

వాహనంలో అక్రమ గంజాయి తరలిస్తూ పట్టుబడిన సంఘటన తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద చోటుచేసుకుంది.టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా హైదరాబాద్ వెళస్తున్న గంజాయి కలిగిన వాహనం డ్రైవర్ పోలీసులను తప్పించే క్రమంలో వేరే వాహనం కు డికొని కారు వొల్తాపడింది. పోలీసుల నుండి తప్పించే ప్రయత్నంలో ముందు వెళుతున్నా వేరే వాహనన్ని ఢీ కొట్టడంతో కారు బోల్తాపడడంతో అందులో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన పోలీసులు మొత్తం ఐదుగురుని అదుపులోకి తీసుకొని వాహనం తనిఖీ చేయగా వాహనం లో 100 కిలోల వరకు గంజాయి పట్టుపడింది. పట్టుబడిన గంజాయి విలువ 15 లక్షల వరకు ఉంటుందని సమాచారం. గంజాయితో పాటు పట్టుబడిన వ్యక్తులను తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బైక్ ను ఢీ కొట్టిన ట్రాక్టర్..ఇద్దరు మృతి..!

**చింతపల్లి,అక్టోబర్ 23,మన సాక్షి:**



హైదరాబాద్ - నాగార్జునసాగర్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్- బైక్ ఢీ కొట్టిన సంఘటనలో ఇరువురు చినచిన్నారులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని తమ్మలోని గూడెం గేట్ సమీపంలో గురువారం చోటు చేస్తుంది. యాచారం మండల ఎస్ఐ మధు తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలం ముద్వేన్ గ్రామానికి చెందిన తలతి అభిరామ్( 9 ), ఆర్తి రాము, (5 ) సంవత్సరాలు గల ఇద్దరు చిన్నారులు తన తండ్రి ద్విచక్ర వాహనంపై మాల్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనాన్ని తమ్ములోని గేటు సమీపంలో ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది.దీంతో ఇరువురు చిన్నారులకు బలంగా గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. యాచారం మండలం పోలీసులు యాచాల మండల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చిన్నారుల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఒకే గ్రామానికి చెందిన ఇరువురు చిన్నారులు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంతో ఆ చిన్నారుల తల్లిదండ్రుల రోధనలు చెప్పనలవి కానివి.దీంతో ముద్వేన్ గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## డ్రగ్స్ నివారణలో పోలీస్ పాత్ర పై వ్యాసరచన పోటీలు

**ఆర్మూర్,అక్టోబర్ 23,మన సాక్షి:**



ఆర్మూర్ పట్టణ కేంద్రంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆర్మూర్ క్షత్రియ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నివారణలో పోలీస్ పాత్ర అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ,నేటి యువతలో మాదకద్రవ్యాల వాడకం సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారిందని,విద్యార్థులు ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు,భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని అన్నారు.వ్యాసరచనలో పాల్గొన్న విద్యార్థులు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు,యువతకు ప్రభుత్వం పోలీస్ శాఖ అందిస్తున్న అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యత వంటి అంశాలపై తమ ఆలోచనలను వ్యక్తం చేశారు.

## ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలి

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 23, మన సాక్షి :**



కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చే ముందు తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాలకు కనీస వేతనం 18,000/- ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ,జిల్లా కార్యదర్శి బండమీది బలరాం డిమాండ్ చేశారు .గురువారం జిల్లా కేంద్రంలో ఆశ యూనియన్ జిల్లా మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు బాలమణి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. సిఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి, జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆరోగ్యాలను కాపాడుటలో ఆశా కార్యకర్తలు అహర్నిశలు పనిచేస్తున్నారని అయినా ప్రభుత్వాలు కనికరించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు పారితోషికం పెంచాల్సింది పోయి ప్రభుత్వాలు ఉన్న పారితోషకాన్ని కూడా తగ్గించే ప్రయత్నం చేయడం దారుణమని విమర్శించారు. కేంద్రం పెంచిన పారితోషికాని రాష్ట్ర ప్రభుత్వం కూడా యధావిధిగా అమలు చేయాలన్నారు. కరోనా సమయంలో ఆశా కార్యకర్తలు తన ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడారని ఈ విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ లీడర్స్ ఆశా కార్యకర్తలంటూ మెచ్చుకున్నదన్నారు. ప్రభుత్వాలకు మాత్రం ఆశా కార్యకర్తలు చేస్తున్న శ్రమ మాత్రం పట్టడం లేదన్నారు. ఆశా కార్యకర్తలకు పండగ సెలవులు ఆదివారం సెలవులను అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. 50 లక్షల రూపాయల ఇన్సూరెన్సు ప్రభుత్వం కల్పించాలని కోరారు. మహాసభల ప్రారంభ సూచికంగా మహాసభల ప్రాంగణంలో సిఐటియు జెండావిష్కరణ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి ఆవిష్కరించారు.ఇటీవల మరణించిన ఆశ కార్యకర్తలకు సంతాప సూచకంగా ఒక నిమిషం మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి కాశప్ప. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నరహరి, పవన్, ఆశ యూనియన్ జిల్లా నాయకులు,రాధిక అనురాధ, నిర్మల ,జ్యోతి పద్మమ్మ అమీనా బాలమణి పద్మ చామంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహారం

**నకిరేకల్ అక్టోబర్ 23,మన సాక్షి:**




నకిరేకల్,శాలిగౌరారం, కట్టంగూరు లయన్స్ క్లబ్స్ ల ఆధ్వర్యంలో శాలిగౌరారం క్లబ్ వారి సహకారంతో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు కుమారుడు కార్తీక్ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు తల్లి నాగమణి.. సోదరి దివ్యల దాతృత్వంతో గురువారం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అటెండెన్స్ 100 మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. నకిరేకల్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, డీసీలు ఎన్ రామ్మోహన్ రావు, ఎర్ర శంభు లింగారెడ్డి,ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి,డెంకల సత్యనారాయణ, సెంటినియల్ క్లబ్ అధ్యక్షుడు కందాల ప్రేమ్నాథ్ రెడ్డి, నవ్య క్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ వుప్పల సంతోష్ కుమార్, క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు, కోశాధికారి అండె%శీ% వెంకన్న, సెంటీనియల్ క్లబ్ కోశాధికారి కందాల వెంకటరెడ్డి , చంద్రశేఖర్ శెట్టి,శివకోటి ఆంజనేయులు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## సైనికులకు..ఘన సన్మానం

**వెల్దండ, అక్టోబర్ 24, మన సాక్షి:**



వెల్దండ మండల కేంద్రానికి చెందిన భారత మిలిటరీ సైనికులను ఘనంగా సన్మానించారు. ఈ సంవత్సరం మే నెలలో పాకిస్తాన్ తో జరిగిన ఆపరేషన్ సింధు లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పాకిస్తాన్ పిరికిపందల కు తగిన గుణపాఠం చెప్పి సెలవులపై స్వగ్రామానికి వచ్చిన సైనికులు ధ్యాప విజయ్ కుమార్, మట్ట విజయేందర్ గౌడ్ లను మండల సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు మట్ట చంద్రశేఖర్ గౌడ్,ఉపాధ్యక్షుడు పురుషోత్తమ చారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వెల్దండ మండల కేంద్రం నుండి భారతదేశ వివిధ ధరాలలో 50 మంది మరియు పారామీటరీ లో 10 సైనికులు దేశంలో దిక్కుల విధులు నిర్వహిస్తున్నారని వెల్దండ గ్రామానికి ఒక గొప్ప గర్వకారణం అని పురుషోత్తమ చారి కొని ఆడారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ఎగ్జిక్యూటివ్స్ మెంబర్ కురుమిద్దె వెంకటేష్,మాజీ సైనికులు శరత్ గౌడ్, శ్రీనివాసులు, సైనికులు గణేష్ ,విష్ణు గౌడ్, ప్రసాద్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేలరాలిన రైతు ఆశలు..!

**వేములపల్లి,అక్టోబర్ 23,మన సాక్షి:**



ఇటీవల కురుస్తున్న వర్షాలకు గాలికి దెబ్బతిన్న పంటలను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పలు గ్రామాలు వేములపల్లి,మొల్కపట్నం, సల్కు నూర్, శెట్టిపాలెం, బుగ్గబా యిగూడెం., పరిశీలించగా ఉమ్మడి మండలంలో సుమారు.1000. వెయ్యి ఎకరాలు. అకాల వర్షాలకు. కిందపడి దెబ్బ తిన్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎకరానికి సుమారు 40000 రూపాయలు పెట్టుబడి పెట్టి పది పదిహేను రోజుల్లో పంట చేతికి వచ్చే తరుణంలో ఇటీవల కురుస్తున్నటువంటి వర్షాలకు గాలికి వరి పంట పొలాలు కిందపడి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. కవులు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. ప్రైవేట్ అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో నష్టపోవడంతో అప్పుల పాలైన రైతులు తీవ్రమైన ఆందోళన ఆవేదనతో ప్రభుత్వం సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కదిలి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30000. వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన, రైతుసంఘం మండల కార్యదర్శి పాల్వాయి రామ్ రెడ్డి, రైతు సంఘం నాయకులు కోడి రెక్క వెంకన్న, పుట్టల సైదులు ,చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, వడ్డగాని సైదులు ,దొంగరి కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## మచర్లలో గాలికొంటు నివారణ టీకాలు

**ఆర్మూర్,అక్టోబర్ 23,మన సాక్షి:**



ఆలూర్ మండలం మచర్ల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 65 గేద జాతి మరియు 31 గో జాతి పశు వులకు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంనికి జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి రోహిత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, పశు వులను గాలికుంటు వ్యాధి నుండి రక్షించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గాలికుంటు వ్యాధి సాధారణంగా దోమల ద్వారా వ్యాపిస్తుందని, ఈ వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోవడంతో పాటు తీవ్రమైన సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవించే అవకాశం ఉందన్నారు.పశువుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రతి పశువుకీ తప్పనిసరిగా టీకా వేయించాలని రైతులను ఆయన సూచించారు. టీకా వేయించడం ద్వారానే గాలికుంటు వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ళ బీసీ సంఘం అధ్యక్షులు వెంకటయ్య హౌస్ అరెస్ట్

**శంకర్‌పల్లి,అక్టోబర్ 23,మన సాక్షి:**



42 శాతం బీసీ రిజర్వేషన్ ల సాధనలో బాగంగా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య రాజ్ భవన్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. రాజ్ భవన్ ముట్టడి పిలుపులో భాగంగా చేవెళ్ల బీసీ సంఘం అధ్యక్షులు, బీసీ ఉద్యమ నాయకుడు బండమీది వెంకటయ్య తన స్వగృహం నుండి అనుచరులతో కలిసి రాజ్ భవన్ ముట్టడికి బయలుదేరుతున్న సందర్భంలో బండమీది వెంకటయ్యని మోకిల పోలీసులు గృహనిర్బంధం (హౌస్) అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా గురువారం వెంకటయ్య మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు వచ్చే వరకు తమ ఉద్యమం ఆగదని హెచ్చరించారు.

# విద్యార్థుల వికాసం కోసం లైఫ్ స్కిల్స్,క్రీడలు పై దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్,అక్టోబర్ 23, మన సాక్షి :



జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం పాఠశాలల్లో సక్రమమైన శిక్షణా వాతావరణం ఏర్పరచడం లక్ష్యంగా పనిచేయాలని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విద్యాశాఖతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా నవంబర్ 14న జిల్లా స్థాయి స్పెల్ బీ క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.పాఠశాల స్థాయి, మండల స్థాయి పోటీలు పూర్తి చేసిన అనంతరం ఉత్తమ విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయాలని ఆమె విద్యాశాఖ సూచించారు. కేడీపీ పరిధిలోని 19 పైలట్ పాఠశాలలు, జిల్లాలోని 16 పీఎం శ్రీ పాఠశాలల్లో ఫైనాన్షియల్ లిటరసీ (ఆర్థిక సాక్షరత) కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆదా, ఖర్చు నియంత్రణ, బ్యాంకింగ్, డిజిటల్ లావాదేవీలప్రాముఖ్యతను అర్థం చేసుకునేలా అవగాహన కల్పించబడుతుందన్నారు. విద్యాశాఖ చేపడుతున్న అన్ని కార్యక్రమాలను ఒకే వేదికపై సమన్వయపరచుతూ చదువుల పండగ పేరుతో సమగ్ర విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు.ఇందులో స్పెల్ బీ, క్విజ్ పోటీలు, రీడింగ్ క్యాంపెయిన్, ఆస్ట్రానమీ క్లబ్‌లు, ఎస్సెస్సీ కార్యాచరణ ప్రణాళిక వంటి పలు కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, నేర్చుకునే తపన మరింత పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో పఠన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నవంబర్ 1 నుండి అన్ని పాఠశాలల్లో రీడింగ్ క్యాంపెయిన్ ప్రారంభించనున్నారని,ఓరల్ రీడింగ్ ఫ్లూయెన్సీ పై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులు ప్రతిరోజూ చదివే అలవాటు ఏర్పరచుకోవాలన్నారు.కెజీబీవీలు, టీజీఎంఎస్ పాఠశాలలు, హాస్టళ్లలో ఆస్ట్రానమీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. విద్యార్థులు ఖగోళ విజ్ఞానంపై ఆసక్తి కనబరిచి, పరిశీలనా దృష్టితో అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలన్నారు.విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం లైఫ్ స్కిల్స్, ఆరోగ్య అవగాహన, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పఠనోత్సాహం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు.మండల విద్యా అధికారులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి, ప్రతి కార్యక్రమం పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్, జిల్లా విద్యా అధికారి గోవిందరాజు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌కు బీరువా వితరణ



ఆర్మూర్,అక్టోబర్ 23,మన సాక్షి:

ఆలూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గుత్ప మల్లేష్ శుక్రవారం బీరువా ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ నరేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు మల్లేష్‌ను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మల్లేష్ వంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమని, ఇలాంటివారు విద్యా అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వెల్దండ,అక్టోబర్ 23,మన సాక్షి:

వెల్దండ మండల పరిధిలోని మహాత్మా గాంధీ కాలనీ తండాకు చెందిన రాత్లావత్ రామచందర్ నాయక్ ( 65) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నుండి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోతపల్లి మాజీ ఎంపిటిసి కాడు రామ్ నాయక్, కొల్లం తోట బావి తండా అరుణ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, రఘునాయక్, భీమ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లలితా పరమేశ్వరి దేవాలయంలో ఆకాశదీపారాధన



మేడ్చల్,అక్టోబర్ 23,మన సాక్షి:

ఆనంద్ బాగ్ లలితా పరమేశ్వరి దేవాలయంలో ప్రదోషకాల సమయంలో ఆకాశదీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ అర్చకులు మణికంఠ శర్మ. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆలయ ఈఓ పి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అమర్, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గోమాత రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు అవసరం

### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

ఖమ్మం జిల్లా,అక్టోబర్ 23,మన సాక్షి:



గోమాత సంరక్షణ కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైనచర్యలుతీసుకోవాలని, గోరక్షకులపై జరుగుతున్న దాడుల విషయంలో చట్టపరమైన చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడ్చెల్ జిల్లా ఘట్కేసర్ వద్ద గో రక్షకుడు సోను (ప్రశాంత్)పై ఎంఐఎం గుండాలు తుపాకీ కాల్పులు జరిపిన ఘటనకు వ్యతిరేకంగా గోరక్షకులపై జరిగిన దాడికి నిరసనగా గురువారం ఖమ్మం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గోమాత మన సాంప్రదాయానికి, జీవన విధానానికి ప్రతీక అని పేర్కొన్నారు. గోరక్షకులు సమాజ సేవలో నిమగ్నమై ఉంటే, వారిపై జరుగుతున్న దాడులు గో సంస్కృతిని దెబ్బతీసే విధంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. “ప్రభుత్వం తక్షణమే స్పందించి, గోరక్షకుల భద్రతకు చట్ట పరిరక్షణ కల్పించాలి. గోరక్షకులపై దాడులు తక్షణమే ఆగాలి,” అని ఆయన డిమాండ్ చేశారు.గోవుల అక్రమ రవాణా, హత్యలు, వ్యాపారాలు సమాజంలో శాంతి–వ్యవస్థకు ముప్పుగా మారుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో, జిల్లా స్థాయిలో తక్షణమే గో సంరక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని, గోరక్షకుల భద్రతపై ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా పరిధిలో ఉన్న రవాణా మార్గాలు, మార్కెట్లపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి, చట్టాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా గోశాలల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా గోశాలలకు మేత, నీరు, వైద్య సేవలు వంటి ప్రాథమిక సదుపాయాలను తప్పనిసరిగా అందించాలని కోరారు. “గోమాతను రక్షించడం కేవలం ధార్మిక బాధ్యత కాదు, అది మన సంస్కృతీ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సామాజిక కర్తవ్యం. కాబట్టి, ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి,” అని ఆయన స్పష్టం చేశారు.ఐతే దాడుల సంఘటనలపై పోలీసు అధికారులు సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు వైద్య సహాయం, రక్షణ ఇవ్వాలని కూడా బీజేపీ నాయకులు కోరారు. బీజేపీ నేతల వినతిని స్వీకరించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, గో సంరక్షణకు సంబంధించిన అంశాలను సమీక్షించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్లు బండారు నరేష్, నున్న రవికుమార్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనలో యువత పాత్ర కీలకం

తూప్రాన్, అక్టోబర్ 23,మన సాక్షి:



డ్రగ్స్ నిర్మూలనలో యువత పాత్ర ఎంతో కీలకం అని మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ అన్నారు. పోలీసు అమరవీరుల స్మరణ వారోత్సవాలలో భాగంగా ఎస్ఐ ఆధ్వర్యంలో కాల్లకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలన పై విద్యార్థుల కు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు విద్యార్థులకు డ్రగ్స్ వాడకానికి దూరంగా ఉండాలని, సమాజంలో సానుకూల మార్పు కోసం యువత ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో డ్రగ్ దుర్వినియోగం పట్ల అవగాహన పెంపొందించడం, సమాజంలో మత్తు రహిత వాతావరణం సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలన

వెల్దండ,అక్టోబర్ 23,మన సాక్షి:



వెల్దండ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గురువారం ఎంపీడీఓ సత్యపాల్ రెడ్డి పరిశీలించారు. చెదురుపల్లి, నగారగడ్డ తండా, ఉప్పల గట్టు తండా, బైరాపూర్ గ్రామాలలో లిస్ట్ 3 లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తిచేసిన లబ్ధిదారుల అకౌంట్లోకి వారం రోజుల్లోనే డబ్బులు జమ కావడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు బేస్మెంట్ నిర్మించిన వెంటనే పంచాయతీ కార్యదర్శి ఫోటో క్యాప్చర్ చేస్తారని తెలిపారు. లబ్ధిదారులు వారి ఫోన్లో యాప్ ద్వారా కూడా స్వయంగా క్యాప్చర్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు , ఇందిరమ్మ ఇల్లాలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎంపిపి కుసుమ కుమారి సంతాప సభ

రామసముద్రం,అక్టోబర్ 23,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల ఎంపీపీ కుసుమకుమారి ఆకస్మిక మరణం పట్ల మండల వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున మండల కేంద్రంలోని గెవన్న నివాసంలో మండల అధ్యక్షులు కేశవ రెడ్డి, గెవన్న ఆధ్వర్యంలో గురువారం సంతాపసభ కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నిషార్ అహ్మద్,అనూషారెడ్డి, జింకా చలపతి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిపి కుసుమ కుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపీపీ ఆకస్మిక మరణం పార్టీకి పెద్ద తీరని లోటని, ఆమె పార్టీకి అనేక సేవలు అందించారని అన్నారు. మృదు స్వభావంతో అందరిని కలుపుకొని పార్టీకి పని చేశారని కొనియాడారు.ఆమె పవిత్ర శాంతి చేకూరాలని తెలియజేశారు.అలాగే ప్రభుత్వం పి పి పివిధానంలో మెడికల్ కాలేజి లకు వ్యత్యాసం ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి ప్రయివేటు దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలుపోరాటం చేయాల్సిన అవసరం ఎంతయినా ఉన్నదని నియోజకవర్గ సమన్వయ కర్త నిసార్ అహ్మద్ పిలుపునిచ్చారు. మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటుకు అప్పగించే కూటమి ప్రభుత్వం వ్యతిరేకిస్తూ నియోజకవర్గ సమన్వయ కర్త నిసార్ అహ్మద్ మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల వైసీపీ నాయకులు నిసార్ అహ్మద్, స్టేట్ మహిళా జనరల్ సెక్రటరీ అనూష రెడ్డి,జింకాచలపతి ని ఘనస్వాగతం పలికారు. మెడికల్ కళాశాల ప్రయివేటి కరణకు వ్యతిరేకంగా ముద్రించిన పాంప్లెట్ల సంతకాల సేకరణ పారాన్ని ఆవిష్కరించి నిసార్ అహ్మద్ మండల వైసీపీ నాయకులు సంతకాలు చేశారు. స్టేట్ వైసీపీమహిళా జనరల్ సెక్రటరీ అనూష రెడ్డి, జింకా చలపతి మాట్లాడుతూ సి ఎం చంద్రబాబు నాయుడు విజనరీ పేరుతో ప్రభుత్వం ఆస్తులను ప్రయివేటి పరం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షులు కేశవరెడ్డి, స్టేట్ బీసీ జనరల్ సెక్రెటరీ గెవన్న,వైస్ ఎంపీపీ రమణారెడ్డి,మాజీ మండల కన్వీనర్ భాస్కర్ గౌడ్,పాలా బత్తుల సుబ్రహ్మణ్యం, మండల వైసీపీ జనరల్ సెక్రటరీ కేసీ పల్లె ఈశ్వర్ రెడ్డి మున్వర్ భాష, బీసీ మండల అధ్యక్షులు రెడ్డి వీరే గౌడ్, రైతు విభాగం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ ప్రకాష్, మైనార్టీ నాయకులు సర్దార్ భాష, మహబూబ్ బాషా, దర్శన్ గౌడ్,గొల్లపల్లి నాగరాజ, సిహెచ్ మంజునాథ రెడ్డి,మండల యూత్ కన్వీనర్ బాలాజీ, సుజ్ఞాన మూర్తి, సిపిఐ నాగప్ప,కత్తి వాలెప్ప, జికే చంద్ర,ఎలకపల్లి విజయ్, ఆర్బికే కృష్ణమూర్తి, విజయారెడ్డి, బొంపల్లి రెడ్డి,వాటర్ షమీ, జబి, మాల మహానాడు నియోజకవర్గ నాయకులు అంబరీష్,భాస్కర్,ఎస్సీ అధ్యక్షులు కృష్ణప్ప, కొమ్ము నారాయణస్వామి, శివ,రమణ, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

జగిత్యాల, అక్టోబర్ 23,మన సాక్షి:



జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, కథలాపూర్, ఇబ్రహీం పట్నం వివిధ పోలీస్ స్టేషన్లలో పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ శాఖ ప్రజలకుఅందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్,ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై , పోలీసు ఆయుధాల పనితీరు, సంఘ విద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పోలీస్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్ లో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఎవరికి లంచాలు ఇవ్వద్దు

### పేదలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు: ఎమ్మెల్యే పైడి



ఆర్మూర్,అక్టోబర్ 23,మన సాక్షి:

ఆలూర్ మండలంలోని డీకంపల్లి గ్రామంలో గురువారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి సమగ్ర పర్యటన నిర్వహించారు.స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులు 5 లక్షల రూపాయల సర్కార్ సాయం ఉపయోగించి ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.డీకంపల్లి నుండి ఆంధ్రానగర్ రహదారి మంజూరైందని వివరించారు.వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఎటువంటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు సూచించారు.వెల్మల్%–%డీకంపల్లి రహదారి దెబ్బతిన్నందున త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.తదుపరి మాక్లూర్ మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి చెక్కులను 46 మందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో రాజలింగం, పంచాయతీ కార్యదర్శి దినేష్, ఏవో రాంబాబు, ఏఈవో వసుధన్, ఐకేపీ ఏపీఎం ఉమా కిరణ్, సీఈసీ రాజేష్, సంతోష్, అనిత, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గిరీష్, ఆలూర్ బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ అరుణ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నాగన్న, మాజీ ఉప సర్పంచ్ పోశెట్టి, భరత్, ప్రమోద్, బీజేపీ ఆలూర్ మండల అధ్యక్షుడు సూర శ్రీకాంత్, వీడీసీ సభ్యులు ఉన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం

**రూ.357 కోట్ల 'ట్రైబల్ ఫండ్స్' బూస్ట్: తండాలకు మహర్దశ**

**దేవరకొండ రోడ్ల ప్రగతికి గిరిజన సంక్షేమ శాఖ నిధులు**

**165 కిలోమీటర్లకు పైగా రోడ్లు, వంతెనల నిర్మాణాలకు కృషి: ఎమ్మెల్యే బాలు నాయక్**



**దేవరకొండ,అక్టోబర్ 23,మన సాక్షి :**

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించేందుకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా భారీ నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో నియోజకవర్గం రూపురేఖలు మారనున్నాయని ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలకు మహర్దశ రానుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మార్కెట్ యార్డ్‌లోని తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బాలునాయక్ ఈ ప్రాజెక్టుల వివరాలను మీడియాకు వెల్లడించారు. మొత్తం మూడు దశల్లో మంజూరైన ఈ రోడ్లు వంతెనల ప్రాజెక్టుల అంచనా విలువ రూ. 357.78 కోట్లు (మూడు వందల యాభై ఏడు కోట్ల డెబ్బై ఎనిమిది లక్షలు) అని ఆయన స్పష్టం చేశారు.విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేయడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం అన్నారు. నేను చేసిన ప్రత్యేక కృషి వల్ల గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఉన్నతాధికారులు ఈ నిధులను మంజూరు చేశారు. దీని వల్ల దాదాపు 165.70 కిలోమీటర్ల మేర నాణ్యమైన బీటీ రోడ్లు, ఒక హై-లెవెల్ బ్రిడ్జి అనేక కాజ్ వేలు నిర్మించబోతున్నాం%ఎ%అని ఎమ్మెల్యే బాలునాయక్ తెలిపారు. గుండ్లపల్లి -దేవరకొండ నియోజకవర్గంలోనే అత్యంత భారీ ప్రాజెక్టుగా 34.00 కి.మీ. పొడవు గల ఈ రోడ్డుకు రూ. 108.87 కోట్లు కేటాయించామని ఎమ్మెల్యే వివరించారు.నల్లగొండ రోడ్ (కొండమల్లేపల్లి) – దర్వేష్ పురం: ఈ 26.00 కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ. 83.25 కోట్లు మంజూరయ్యాయి.చందంపేట (ఉండి – దేవరకొండ రోడ్) – కంబాలపల్లి: సుమారు 30.90 కి.మీ. రోడ్డుకు రూ. 84.87 కోట్లు కేటాయింపు జరిగింది.బ్రిడ్జి నిర్మాణం: చింతపల్లి మండలం బోత్య తండ వద్ద వర్షాకాల సమస్యను పరిష్కరించడానికి రూ. 3.00 కోట్లతో ఎత్తైన బ్రిడ్జిని నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల్లోని తండాలకు రోడ్లు వేయడానికి నాణ్యత విషయంలో రాజీ పడకుండా కిలోమీటరుకు సగటున రూ. 88 లక్షలకు పైగా ఖర్చు చేస్తున్నాం అన్నారు. తద్వారా పనులు అత్యంత పకడ్బందీగా జరిగేలా చూస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. రాజకీయ ప్రాధాన్యత, పర్యవేక్షణ గిరిజన రిజర్వ్ నియోజకవర్గంగా ఉన్న దేవరకొండలో గిరిజన సంక్షేమ నిధులతో ఇంత పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల ఎమ్మెల్యేపై స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. రోడ్ల నిర్మాణం పూర్తయితే గిరిజనులకు విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్ వంటి సౌకర్యాలు మెరుగుపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల పనులు త్వరలోనే టెండర్ల దశకు చేరుకుంటాయని పనులు సకాలంలో నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తయ్యేలా తాను స్థానిక అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తామని ఎమ్మెల్యే బాలునాయక్ విలేకరులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సమావేశంలో అలంపల్లి నరసింహా, యునుస్, జాన్ యాదవ్, బిక్కు నాయక్,సర్వయ్య, గోవిందు, వెంకటయ్య, రాంసింగ్, తౌఫిక్, తదితర ముఖ్య నాయకులు పాల్గొని ఎమ్మెల్యే కృషిని అభినందించారు.

# కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట టౌన్,అక్టోబర్ 23, మన సాక్షి :**




పత్తి కొనుగోళ్ల కు సంబంధించింది సీసీఐ కొత్తగా ప్రవేశ పెట్టిన కపాస్ కిసాన్ మొబైల్ యాప్ పై గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి అధికారులు జిల్లా రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాలు, పత్తి సేకరణ తదితర అంశాలపై గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి ఆమె రెవెన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. కపాస్ కిసాన్ మొబైల్ యాప్ తో పత్తి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ఆ యాప్ గురించి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే బాధ్యత మండల స్థాయి అధికారులదే అన్నారు. ఈ నెల 24 న జిల్లాలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు కపాస్ కిసాన్ యాప్ గురించి రైతులకు తెలియ జేసి,ఆ యాప్ ఉపయోగించి పత్తి విక్రయం ఎలా చేసుకోవాలో రైతులకు క్లుప్తంగా వివరించ లన్నారు. అలాగే మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీఓ లు యాప్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించేందుకు స్లాట్ బుకింగ్ పై రైతులకు అవగాహన కల్పించాలని, జిల్లాలో రైతులు పండించిన పత్తిని కనీస మద్దతు ధర చెల్లించి జిల్లాలోని 7 పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ ఫోన్ లో కపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని పత్తి విక్రయానికి స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డిజిటల్ క్రాప్ సర్వే సమయంలో రైతులు ఇచ్చిన ఫోన్ నెంబర్లు ప్రస్తుతం మారితే అప్డేట్ చేసుకునేలా ఏఈఓ లు సహకరించాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా జిల్లాలో మొత్తం 7 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సిసిఐ ఆదేశాల ప్రకారం రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా తేమ శాతంపై సంబంధిత వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో 21,21,984 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందన్నారు. పత్తి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.8110 చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. సిసిఐ, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో పత్తి కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీను, సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, జిల్లా మార్కెటింగ్ అధికారిని బాలామణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, మార్కెట్ కార్యదర్శి భారతి పాల్గొన్నారు.


## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో మిరియాల ప్రీతమ్..!



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 23,మన సాక్షి:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతు తెలుపుతూ చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ, "నవీన్ యాదవ్ ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉంటూ వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపే నాయకుడు. ఆయన ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే సదాశయత కలిగిన అభ్యర్థి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు గత కొంతకాలంగా స్పష్టమైన అభివృద్ధిని చూసి సంతోషంగా ఉన్నారు.రేవంత్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి వర్గాన్నీ ఆకర్షిస్తున్నాయి.జూబ్లీహిల్స్ అభివృద్ధికి కాంగ్రెస్ పాలన అత్యవసరం. అందువల్ల నవీన్ యాదవ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రాంతాభివృద్ధికి తోడ్పడాలని ప్రతి ఓటరు కోరుకోవాలి," అని అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమంలో మిర్యాల రాఘవరావు, దాసరి గంగరావు, జగన్నాధ రావు, శ్యామల రావు, సుబ్రహ్మణ్యం, పరదేశి నాయుడు, ప్రసాద్, విట్టల్, సాయి, టిల్లు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో అయ్యప్ప స్వాముల ఆకాశదీపం



**పెన్ పహాడ్,అక్టోబర్ 23,మన సాక్షి:**

కార్తీక మాసం రెండవ రోజున కార్తీక మాసం సందర్భంగా ధూపహాడ్ లింగాల ఎర్రకుంట గడ్డిపల్లి మాల ధరించిన అయ్యప్ప స్వాములు గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో మాల ధరించిన అయ్యప్ప స్వాములు భారీగా దేవాలయ నిర్మాణ కర్త రామినేని వీరయ్య, దేవాలయం చైర్మన్ బచ్చు వెంకటేశ్వర్లు, దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆకాశదీపం వెలిగించినారు .ఈ సందర్భంగా ఇరువురు అయ్యప్ప స్వాములతో మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో నెల రోజులు ఆకాశదీపం మహోత్సవ కార్యక్రమం ఉంటుందని ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములకు ఎంతో పుణ్యఫలమని కోరుకున్న కోరికలన్నీ ఆ శివ పరమాత్ముని దయతో నెరవేరుతాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి ధూపహాడ్ ఎర్రకుంట లింగాల వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు భారీగా పాల్గొన్నారు.

## వెజిటేబుల్ మార్కెట్ అభివృద్దే లక్ష్యం

**ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 23,మన సాక్షి:**



శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ లో నూతనంగా చేపడుతున్న పునర్నిర్మాణం పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వెజిటేబుల్ మార్కెట్ ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో సుందరీకరణతో ఆదర్శంగా తీర్చితిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. యుద్ధ ప్రాతిపదికన అత్యవసర పనులను గుర్తించి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ అన్నారు.వినియోగదారులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, మార్కెట్ లో స్వచ్ఛమైన ,ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని,మార్కెట్ ను సుందర శోభితవనం గా తీర్చిదిద్దుతామని , మార్కెట్ అభివృద్ధితో పాటు చిరు వ్యాపారులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి, కే రాంచందర్, విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, రషీద్, అజీమ్, అస్లాం, శ్రీనివాస్,శంకర్, ఆంజనేయులు, అజామ్, సాయి, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 23,మన సాక్షి:**




జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం షేక్ పేట్ డివిజన్ ఓయూ కాలనీలో నిర్వహించిన ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ,బి..ఆర్.ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని, మాయమాటలతో మభ్యపెట్టి మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని , నియోజకవర్గంలో చాలా వరకు విద్యావంతులు , ఉద్యోగులు ఉన్నారని, ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత్ యాదవ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్ ,రాధాకృష్ణ యాదవ్, స్వామి గౌడ్, డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ వరలక్ష్మి, సురేందర్ ముదిరాజ్, రాజు శెట్టి ,అంబటి అశోక్,సంజీవ్ , నందు నరేందర్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, దయాకర్, మీలాల్ సింగ్,బబ్లు సింగ్, శ్రీకాంత్ రెడ్డి,నాగరాజు,శేఖర్, నరసింహ రాజు, సతీష్ గౌడ్ , దుర్గారావ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిర్ముల‌నకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

**నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, అక్టోబర్ 23,మన సాక్షి:**




యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ సర్కార్ సంకల్పమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోనీ పేర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఈనెల 25న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మెగా జాబ్ మేలాలో పాల్గొనేందుకు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు వద్ద బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు... ఈ మేళాలో 200పై చిలుకు కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఉపాధి కోసం నిరీక్షిస్తున్న నియోజకవర్గంలోని యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ పాలనలో ఎంఐఎం గుండాల అక్రమ గో రవాణా

**ఎంఐఎం గుండాలను వెంటనే అరెస్టు చేయాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు**

**ఖమ్మం జిల్లా,అక్టోబర్ 23,మన సాక్షి:**



కాంగ్రెస్ పాలనలో ఎంఐఎం గుండాలు బరితెగించి అక్రమంగా గోవుల రవాణా చేయడం, గో రక్షకులను వృద్ధాప్యంగా చెప్పడం వంటి సంఘటనలు మాఫియాని తలనుతున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. మెడ్చెల్ జిల్లా ఘట్కేసర్ వద్ద గోవులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న గోరక్షకుడు సోను (ప్రశాంత్)పై ఎంఐఎం గుండాలు తుపాకీ కాల్పులు జరిపిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, ఆ ఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావును పోలీసులు అరెస్ట్ చేయడం బీజేపీ వర్గాలను ఆగ్రహానికి గురిచేసింది. ఈ నేపథ్యములో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జడ్పీ సెంటర్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు నాయకులు ఎంఐఎం గుండాలకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎంఐఎం గుండాలను అరెస్ట్ చేయాలి... గోరక్షకుడిపై దాడినీ సహించేది లేదంటూ..గోమాత రక్షణ మా ధర్మం %-% భయపడమం లేదు", "ఎంఐఎం గుండాలకు కఠిన శిక్షలు విధించాలి", కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ జడ్పీ సెంటర్ ప్రాంతం మొత్తం నినాదాలతో మార్మోగింది. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గోవులను రక్షించేందుకు కృషి చేస్తున్న సోను (ప్రశాంత్)పై తుపాకీ కాల్పులు జరగడం హిందూ ధర్మంపై దాడి. దీనిపై ప్రశ్నించిన మన రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు ని ప్రభుత్వం అరెస్ట్ చేయడం దౌర్జన్యం. కాంగ్రెస్ పాలనలో ఎంఐఎం గుండాలు, అక్రమ మాంసం రవాణా మాఫియా తలెత్తుతున్నాయ్. ఇది ప్రజాస్వామ్యంపై దాడి. ప్రభుత్వం వెంటనే ఎంఐఎం గుండాలను అరెస్ట్ చేసి, బీజేపీ నేతపై చేసిన అన్యాయాన్ని సరిదిద్దాలి" అని ఆయన తీవ్రంగా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బా రావు పాలేరు అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి నున్న రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ రవి, వీరవెల్లి రాజేష్, బండారు నరేష్ మరియు నకిరికంటి వీరభద్రం, శ్రీరామనేని మనీ,మందా సరస్వతి, ఆఫీస్ సెక్రటరీ నక్క రవి, మీడియా కన్వీనర్ నెల్లూరి బెనర్జీ, సోషల్ మీడియా కన్వీనర్ కందుల శ్రీకృష్ణ, ఐటీ కన్వీనర్ బోయినపల్లి సురేష్, జిల్లా కోశాధికారి కొణతం లక్ష్మీనారాయణ, రేఖా సత్య నారాయణ,మండల అధ్యక్షులు గడీల నరేష్,వాకదాని రామకృష్ణ, గుత్తా వంశీ,జాటోత్ మధు, మహేందర్ సింగ్, రుద్రగాని మాధవ్, కన్నెకంటి కృష్ణచారి, భూక్య వెంకట్, జ్యోతుల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలి

**రామసముద్రం,అక్టోబర్ 23,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రాగల నాలుగైదు రోజులలో ఆకాశం మేఘావృతమై అక్కడక్కడ ఉరుములు మెరుపులు అక్కడక్కడ ఈదురు గాలులు వీచే అవకాశం భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల వర్షాల కారణంగా సంభవించే ప్రమాదాలపై వాగులు, వంకలు, చెరువులు, ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున అధికారుల సూచనల మేరకు లోతట్టు ప్రాంత ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా ప్రజలు వాగులు వంకలు ఉధృతంగా ప్రవహించేటప్పుడు రోడ్లు దాటడం చెట్ల కింద నిలబడటం, విద్యుత్ తీగల కింద, రోడ్లపై నీరు ప్రవహించేటప్పుడు సైడ్ కాలవల దగ్గర ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని, ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని చాలా అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు మీకు దగ్గరలో ఉన్న సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా సమాచారం తెలియజేయలన్నారు. ఈ సమావేశంలో ఎస్సై రమేష్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వాల్మీకి మహర్షి నూతన విగ్రహ ప్రతిష్ట

**రామసముద్రం,అక్టోబర్ 23,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా ఏపీ భార్డర్ లో కోలార్ జిల్లా,శ్రీనివాసపురం తాలూకు,రాయల్పాడు పంచాయతీ, మూల గొల్లపల్లి గ్రామంలో గురువారం మెంబర్ ప్రదీప్, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి మదనపల్లి నియోజకవర్గ బీసీ అధ్యక్షులు దొడ్డిపల్లి ఆనంద్, అనప్పల్లి కేశవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని దృశ్యాలవలతో, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

# ఐక్యరాజ్య సమితి అవగాహన దినోత్సవం




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 23,మన సాక్షి:**

కొత్తగూడ సఫారీనగర్ లోని న్యూ బ్లూమ్ హైస్కూల్ లో ఐక్యరాజ్య సమితి అవగాహన దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంచల్ గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పూలపల్లి వెంకటరమణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, మానవ హక్కులపై సమిష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాల ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ అని అన్నారు. 1945 అక్టోబరు 24వ తేదీన 51 దేశాలతో ఏర్పాటై ప్రస్తుతం 193 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయని, దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉందన్నారు. ఐక్యరాజ్య సమితిలో 193 సభ్యదేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయని, రెండు దేశాలు తాత్కాలికంగా గుర్తించ బడ్డాయని తెలిపారు. భారతదేశం కూడా త్వరలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వ దేశాల సరసన చేరుతుందని ఆశిద్దామని అన్నారు. అప్పుడే మన దేశ ప్రభావం కూడా ప్రపంచ దేశాలపై ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**డిపో మేనేజర్ కు వినతి**

**సూర్యాపేట,అక్టోబర్ 23,మన సాక్షి:**



ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్.టి.సి జేఏసీ ఆధ్వర్యంలోసూర్యాపేట డిపో మేనేజర్, సిఐ సమక్షంలో ఆధ్వర్యంలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జె ఏ సి నాయకులు మాట్లాడుతూ జె బి ఎస్ డ్యూటీల వల్ల కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేటి నుండి మూడు రోజుల డ్యూటీలను రద్దు చేసి యధావిధిగా స్పెషల్ ఆఫ్ డ్యూటీలుగా కొనసాగించాలని వారిని కోరగా రెండు వారాలలో పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.జేబీఎస్ డ్యూటీ ల సమస్య పరిష్కారం అయిన తర్వాత రెండు వారాలలో నూతన డ్యూటీ చార్ట్ సీనియార్టీ ప్రకారం వేస్తామని హామీ ఇచ్చరని, సర్వీస్ ల రన్నింగ్ టైం అధికంగా కేటాయించిన రెస్ట్ టైం లను కూడా తగ్గిస్తామని చెప్పారు. ఎలక్ట్రికల్ బస్సుల ఛార్జింగ్ టైం కూడా తగ్గిస్తామని, ఏడీసీలను రొటేషన్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. డ్యూటీ చార్ట్ వద్ద మరియు బుకింగ్ చేయు సందర్భాలలో కొంతమంది అధికారులు కార్మికులతో మాట్లాడు సందర్భాలలో కార్మికుల మనోభావాలను కించపరిచే విధంగా ఉన్నాయని ఇట్టి విషయం లో సంబంధిత అధికారుల తీరు మారేలా చూడాలని డిపో మేనేజర్ కి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. ప్రయాణికుల ఫిర్యాదుల పట్ల కూడా సానుకూలంగా వ్యవహరిస్తామని, ఏ సమస్యనైనా దృష్టికి తీసుకురావచ్చని అందరు కూడా డిపో అభివృద్ధికి డిపో టీం గా కృషి చేద్దామని ఎవరికీ ఎక్కడ కూడా బేధాభిప్రాయాలు లేవని సానుకూల ప్రశాంత వాతావరణంలో డిపో అభివృద్ధికి అందరూ కృషి చేదయాలని మేనేజర్ కోరినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎస్ ఎస్ గౌడ్, బత్తుల సుధాకర్, ఎం.లచ్చయ్య, పీఎం రావు,డి. ఆర్. కుమార్, బి. శ్రీ కంట్లం, ఎ. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

**- వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి.గోపి**

**సూర్యాపేట రూరల్,అక్టోబర్ 23, మన సాక్షి:**



కాటన్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు పత్తి కొనుగోలు చేసేలా చూడాలని కిసాన్ కపాస్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి అన్నారు. గురువారం మండల పరిధిలోని బాలెంల గ్రామంలోని మంజిత్ కాటన్ ఫ్యాక్టరీని జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ తో కలసి సందర్శించారు మ్యాచర్ మిషన్ ద్వారా పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని పత్తిని విక్రయించుకోవచ్చని తెలిపారు. కిసాన్ కపాస్ యాప్ ద్వారా గ్రామాల వారీగా రైతుల స్లాట్ బుక్ చేసుకోవాలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని జిల్లాలోని పత్తి రైతులందరూ చరవాణి నంబర్లు అప్డేట్ చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నాగేశ్వర శర్మ, మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా రేషన్ బియ్యం రవాణా.. మహిళ అరెస్ట్..!

**- 20 క్వింటాళ్లు స్వాధీనం**

**దేవరకొండ,అక్టోబర్ 23,మన సాక్షి :**



నల్లగొండ జిల్లా దేవరకొండ మండలంలో 20 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఒక మహిళను దేవరకొండ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. బియ్యాన్ని తరలించడానికి ఉపయోగించిన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.?దేవరకొండ సీఐ పి.వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ?గురువారం ఉదయం 10.00 గంటల ప్రాంతంలో ఎస్సై వి.నారాయణ రెడ్డి, కానిస్టేబుళ్లు ఎం.శివ (పీసీ5114), రాజకుమార్ (పీసీ5139)తో కూడిన పెట్రోలింగ్ బృందం దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించింది.?ఈ సందర్భంగా చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామం నుండి దేవరకొండ వైపు వస్తున్న టాటా ఏసీ వాహనం నెం. టీఎస్ 31 టీ 0193 ను ఆపి తనిఖీ చేయగా అందులో అక్రమంగా నిల్వ చేసిన ప్రజాపంపిణీ బియ్యం 50 బస్తాలు లభించాయి. ఒక్కొక్క బస్తాలో సుమారు 40 కేజీల బియ్యం ఉండగా మొత్తం 20 క్వింటాళ్ల బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.?వాహనం మరియు బియ్యం యజమాని వివరాలు ఆరా తీయగా ఆమె చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన షైక్ మురియాభీ (45) భర్త జానీమియా గా గుర్తించారు. ఆమె గ్రామ ప్రజల వద్ద నుంచి తక్కువ ధరకు ఈ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్మడానికి నాగర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ బియ్యాన్ని అక్కడ నాయిని సంపతయ్య తండ్రి పెద్ద బాలయ్య అనే వ్యక్తికి విక్రయించాలని ప్రయత్నించినట్లు పోలీసులు గుర్తించారు. ?ఈ అక్రమ రవాణాపై దేవరకొండ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పి.వెంకట్ రెడ్డి వెల్లడించారు.

# వైద్యం కోసం స్నేహితుల ఆర్థిక చేయూత

**వెల్దండ, అక్టోబర్ 23, మన సాక్షి:**



కల్వకుర్తి నియోజకవర్గం మడి వెల్దండ మండలంలోని నెమలిగుట్ట తండాకు చెందిన ముడావత్ లోక్య నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాను. ఈ విషయం తెలుసుకున్న 2010-11 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన తోటి స్నేహితులు పరామర్శించి తక్షణ వైద్య ఖర్చులకు తమ వంతు సహాయంగా రూ. 26 వేలు అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు కొర్ర శివ నాయక్ ఈదమ్మ బండ తండ,జగపతి, రాజు, తులసి రామ్, శ్రీకాంత్, రామ్ శంకర్, సంతోష్ ,సురేష్, లకుపతి, శివలాల్, రాకేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ముగిసిన శీతాకాల ప్రత్యేక శిబిరం

**దేవరకొండ,అక్టోబర్ 23,మన సాక్షి:**




దేవరకొండ ?ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో తాటికొల్ నందనామిట్టలో ఏర్పాటు చేసిన 7 రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరం ఈ రోజు ఘనంగా ముగిసింది. సేవా దృక్పథం,సమాజ సేవ, శ్రమదానం పట్ల అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ శిబిరం నిర్వహించారు.?ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా దేవరకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) డేనియల్ హాజరయ్యారు. శిబిరంలో విద్యార్థులు చేసిన సేవలను పనులను ఆయన కొనియాడారు. విద్యార్థులు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని ఇటువంటి శిబిరాలు వారిలో నాయకత్వ లక్షణాలు సామాజిక స్పృహను పెంచుతాయని పేర్కొన్నారు.?ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బక్కయ్య మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థులకు పాఠ్యేతర అంశాల గురించి వ్యక్తిత్వ వికాసం గురించి నేర్పుతాయన్నారు. ఏఈఓ అమూల్య మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.?పంచాయతీ కార్యదర్శి నిరంజన్, గ్రామ యూత్ నాయకులు పబ్బు వెంకటేశ్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రామంలో చేసిన శ్రమదానం నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. గ్రామస్తులకు వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు కల్పించిన అవగాహనను వారు ప్రశంసించారు.?ఈ శిబిరం విజయవంతానికి కృషి చేసిన ప్రోగ్రామ్ ఆఫీసర్స్ జయ ప్రకాశ్ నారాయణ, వసుకుల నర్సింహులను అతిథులు అభినందించారు. శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏడు రోజుల అనుభవాలను, తాము నేర్చుకున్న విషయాలను పంచుకున్నారు.?శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

విద్యార్థులు ఈ ఏడు రోజుల్లో గ్రామస్థులతో మమేకమై వివిధ సామాజిక కార్యక్రమాలు శ్రమదానం కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.

# పిల్లలమర్రి యువకుల రక్తదానం..!

**సూర్యాపేట రూరల్,అక్టోబర్ 23, మన సాక్షి:**



సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన దాసరి మల్లమ్మ, అశ్వినిలు అనారోగ్యంతో వేర్వేరు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్యం కోసం ఏ పాజిటీవ్ రక్తం అవసరం కాగా కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు ఆరుగురు పిల్లలమర్రి యువకులు రక్తదానం చేశారు. గ్రామానికి చెందిన వల్లాల శ్రీకాంత్, రోహిత్ నారాయణ, పోలెబోయిన వెంకటేష్, కునుకుంట్ల మురళి, దాసరి వెంకటేష్, బోడ రాకేష్‌లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

# గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

**నందన,అక్టోబర్ 23,మన సాక్షి:**



వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల, బైరాపూర్ గ్రామాలలో పశు వైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్ , వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పశు వులకు గాలికుంటు టీకాలు వేశారు. మండలంలోని ప్రతి రైతు తమ పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పశువులకు సీజనల్గా సంక్రమించే వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తమై ప్రభుత్వం అందజేసే ఉచిత టీకా మందులను తమ యొక్క పశువులకు వేయించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 15న మొదలైన గాలికుంటు టీకాలు నవంబర్ 14 వరకు కొనసాగుతాయని నిర్ణీత సమయంలో రైతులందరూ తమ పశువులకు టీకాలు వేయించుకొని రోగాల మారి నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సహాయక సిబ్బంది, పాడి రైతులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం..!

**చేవెళ్ల,అక్టోబర్ 23,మన సాక్షి:**



మహిళ అదృశ్యం అయిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దుద్దాగు గ్రామానికి చెందిన మహమ్మద్ జరీనా (38) ఈనెల 20వ తేదీ సోమవారం ఇంట్లో నుంచి బయటికి వెళ్ళింది. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లల్లో ఎంత వెతికినా కనిపించకపోవడంతో గురువారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మహిళ ఒంటిపై నల్లటి బురఖా ధరించి, చేతిలో తెల్లని బస్తా ఉంది. మహిళ ఎవరికైనా కనబడితే పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# రసాభాసగా టీడీపి గ్రామ కమిటీ సభ్యుల ఎన్నిక ప్రకటన

**- పరిశీలకుని పని తీరుపై ఆగ్రహం**

**రామసముద్రం,అక్టోబర్ 23,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో టిడిపి సంస్థాగత ఎన్నికలలో భాగంగా గ్రామ కమిటీ సభ్యుల ఎన్నిక ప్రకటన రసాభాసగా మారింది.గత రెండు నెలల ముందు టీడీపీ అధిష్టానం రామసముద్రం మండల సంస్థాగత ఎన్నికల కోసం పార్టీ పరిశీలకులుగా కరణం శ్రీనివాసులు ను నియమించింది.వీరి సమక్షంలో ప్రతి పంచాయతి లోని టిడిపి నేతలు,కార్యకర్తల సమావేశంలో కమిటీ అధ్యక్షులు, సభ్యులను ఎన్నుకున్నారు.అయితే గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యుల ఎంపిక జరిగి మూడు నెలలు కావస్తున్నా వారి అధికారిక ప్రకటన జరగలేదు.ఇందుకు గాను పరిశీలకులు శ్రీనివాసులు గురువారం మండలానికి వచ్చారు. అయితే ఈ కార్యక్రమానికి మండలంలో కొందరు టిడిపి నాయకులకు మాత్రమే ఆహ్వానం అందిందనీ ,చాలా మందికి సమాచారం ఇవ్వలేదని పలువురు నేతలు శ్రీనివాసులు ప్రశ్నించారు. ఈ విషయం పై నాయకులు, శ్రీనివాసులు మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఓ దశలో మీరు మద్యం సేవించి వచ్చి గొడవ చేస్తున్నారనీ,నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి శ్రీనివాసులు అనుచిత వ్యాఖ్యలు చేశారు.దీనిని నిరసిస్తూ టిడిపి నేతలు శ్రీనివాసులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.శ్రీనివాసులు పరిశీలకులుగా వచ్చినప్పటి నుండి మండలంలో నిజమైన టిడిపి నేతలకు,కార్యకర్తలకు గుర్తింపు లేకుండా ఓ వర్గానికే వత్తాసు పలుకుతున్నారని,రామసముద్రం సంస్థగత ఎన్నికల పరిశీలకులుగా శ్రీనివాసులు మార్చాలని,లేని పక్షంలో రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ తీవ్రంగా నష్ట పోతుందని టిడిపి నేతలు స్పష్టం చేశారు.

# విద్యుత్ వైర్ల దొంగల అరెస్ట్..!



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 23,మన సాక్షి**

నిర్మాణంలో ఉన్న భవానల వద్ద విద్యుత్ తీగల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మియాపూర్ సీఐ శివకుమార్, డీఐ రమేష్ నాయుడలతో కలిసి మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్ మీడియాకు వెల్లడించారు. జీడిమెట్ల సూరారంకు చెందిన కంచర్ల దిలీప్ కుమార్ (35), బీహార్ కు చెందిన నిషాల్ కల్కర్ (28) ఇద్దరూ క్యాబ్ డ్రైవర్లుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. జల్సాలకు అలవాటు పడిన వీరిద్దరూ ఈజీ మనీ కోసం దొంగతనాల బాట పట్టారు. నిర్మాణంలో ఉన్న భవనాలను లక్ష్యంగా చేసుకుని పగలు రెక్కీ నిర్వహించి రాత్రి పూట కారులో వెళ్లి విద్యుత్ వైర్లను చోరీ చేసేవారు. వాటిని సికింద్రాబాద్, మాదాపూర్ లలోని స్క్రాప్ దుకాణాలలో అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు.మియాపూర్ నాగార్జున ఎంక్లేవ్ లో ఓ నిర్మాణంలో ఉన్న భవనం వద్ద కరెంట్ వైర్ల చోరీజరగగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులు దిలీప్ కుమార్, నిషాల్ కల్కర్ లను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి మారుతి స్విఫ్ట్ కారు, బజాజ్ పల్సర్ బైకు, నాలుగు లక్షల విలువైన 81 విద్యుత్ వైర్ల బెండల్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై గతంలో ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో ఎనిమిది కేసులు ఉండగా, మియాపూర్ లో మూడు కేసులు నమోదైనట్లు మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామన్నారు. నిందితులను అరెస్ట్ చేయడంలో కీలకంగా వ్యవహరించిన సీఐ శివప్రసాద్, డీఐ రమేష్ నాయుడు ఇతర సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

# చెంబకూరులో చెరువును తలపిస్తున్న రహదారి..!



**- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు**

**రామసముద్రసం,అక్టోబర్ 23,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చెంబకూరు గ్రామ సమీపంలోని మూడురోడ్ల కూడలి నుండి చెంబకూరు కేంద్రం వరకు రహదారి మొత్తం గుంతలతో, బురదమయమై చెరువును తలపిస్తూ వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. వర్షాల కారణంగా పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధులు మంజూరైన మరమ్మత్తులు చేపట్టక, నిమ్మకు నీరెత్తినట్లు సంబందిత శాఖ వారు వ్యవహరించడంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారి మరమ్మతులు తక్షణమే చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.